జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | బుధవారం 5 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 279 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## నిర్మాణంలో ఆగిపోయిన ఇళ్ళకు బిల్లులు చెల్లిస్తాం


### లక్ష్మీ నరసింహ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం మీడియాతో గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారధి

**ఆగిరపల్లి**

ఆగిరపల్లి మండలం ఆగిరపల్లి గ్రామంలో వేంచి ఉన్న శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి రథ సప్తమి ఉత్సవాలకు మంగళవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజింత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికిన - మిగతా3లో

# వ్యాపారులపై వేధింపులు వద్దు

### పన్ను ఎగవేతలు ఉండొద్దు..
### రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1.02 లక్షల కోట్లు
### సరికొత్త విధానాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచాలి
### అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



**అమరావతి**

రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ లక్ష్యాలతో రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావని...వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ....ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని - మిగతా3లో

# ఉగాది నుంచి పీ4 విధానం అమలు



**అమరావ**

పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు - మిగతా3లో




## తిరుమలలో వైభవంగా రథసప్తమి

### సూర్యప్రభవాహనంపై శ్రీ మన్నారాయణుడి అభయం


**తిరుమల**

సూర్య జయంతిని పురస్కరించుకుని మంగళవారంనాడు తిరుమలలో రథసప్తమి ఉత్సవాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఒకే రోజున శ్రీమలయప్ప స్వామివారు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై అనుగ్రహించడం విశేషం. ఈ కారణంగా ఈ ఉత్సవాన్ని అర్థ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. రథసప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీ.శ 1564 నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. సూర్యప్రభ వాహనం – (ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు) : అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ - మిగతా3లో

## పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం



- గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
- రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు
- గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం



## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు

- "జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం
- భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది ఆక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్లు భూభాగం మాత్రమే.

# మొరాయిస్తున్న మన మిత్ర




**విజయవాడ**

బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకుని డిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,ప్రజలకు - మిగతా3లో

# నిర్మాణంలో ఆగిపోయిన ఇళ్ళకు బిల్లులు చెల్లిస్తాం

-మొదటిపేజీ తరువాయి

గ్రామస్తులు అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసిన మంత్రి అనంతరం మంత్రి కొలుసు పార్ధసారధి కి దుశ్శాలువతో పూల దండలతో సన్మానించిన గ్రామ పెద్దలు అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు, స్వామి వారి సన్నిధిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి, సి, రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గతంలో 2014- 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా డబ్బులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి రూ,3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు

అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు,

ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.కోరిన కోరికలు తీర్చే స్వామి శోభనాచల స్వామి

ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలు విరివిగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు గ్రామ పెద్దలు భక్తులు, స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# మొరాయిస్తున్న మన మిత్ర

-మొదటిపేజీ తరువాయి


సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకునేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

తొలిరోజే వాట్సాప్ పేజీ క్రాష్?




మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అది మొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు.వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛనంగా ప్రారంభించింది. దీనికోసం 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవచ్చు. ఊతి అని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతుంది.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్‌ఆర్టీసీ టికెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లభించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రకటించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే వాట్సాప్‌లోనే కావాల్సిన సేవలు లభిస్తాయని చెప్పారు. వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుండా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభించిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహిస్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరాయం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది. జనన, మరణ ధృవీకరణలు వాట్సాప్‌లోనే వస్తాయని ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన ఏ సేవల్ని ఎంచుకున్నా తిరిగి మెయిన్ మెనూకు వెళ్లిపోవడం, స్పందన లేకుండా ఉండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. వీలైనంత త్వరా వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# బరి తెగించిన ప్రైవేట్ వర్సిటీలు




**గుంటూరు :** తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన కేఎల్ యూనివర్శిటీలో నాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం ముడుపులు చెల్లించిన ఘటనలో సీబీఐకు దొరికి పోవడం కలకలం రేపింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో సరిగ్గా అడ్మిషన్లు మొదలయ్యే సమయానికి జరిగిన వ్యవహారం వెనుక ఏమి జరిగిందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి ఏపీలో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన కేఎల్‌ఈ తర్వాత కాలంలో డీమ్డ్ వర్శిటీగా ఎదిగింది.విజయవాడకు దగ్గర్లో గుంటూరు జిల్లా వడ్డే శ్వరంలో ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో యూజీసీ న్యాక్ తనిఖీలు గత నెలాఖర్లో జరిగాయి. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహించి యూనివర్శిటీకి గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.ఐదేళ్ల పాటు ఈ గ్రేడింగ్ చెల్లుబాటులో ఉంటుంది. నాక్ గ్రేడింగ్ ఆధారంగా విద్యా సంస్థల్లో విద్యార్థులు అడ్మిషన్లు ఉంటాయి. ఈ క్రమంలో యూజీసీ తనిఖీల కోసం పంపించే నాక్ కమిటీలో తమకు అనుకూ లమైన ప్రొఫెసర్లే సభ్యులుగా ఉండటంతో పాటు యూనివర్శిటీకి అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారు.దాదాపు నెల రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంపై సీబీఐ మొదటి నుంచి దృష్టి సారించింది. కాలేజీలో సిబ్బందిలో నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో సీబీఐకు పక్కా సమాచారం ఎప్పటికప్పుడు అందినట్టు తెలుస్తోంది. దీంతో పాటు ఏటా నాలుగువేల మందికి పైగా కేఎల్ యూనివర్శిటీలో అడ్మిషన్లు పొందుతున్నారు. ప్రైవేట్ డీమ్డ్ యూనివర్శిటీలు యూజీసీ గ్రేడింగ్‌లు, రేటింగ్‌లను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ఏపీలో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రైవేట్ యూనివర్శిటీలుగా ఏర్పాటవుతున్నాయిప్రైవేట్/ డీమ్డ్ యూనివర్శిటీల నిర్వహణ మొత్తం అయా సంస్థల పర్యవేక్షణలోనే ఉంటుంది. అనుమతులు మాత్రం యూజీసీ, ఏఐసీటీఈ వంటి ప్రభుత్వ సంస్థల నుంచి పొందాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం, యూజీసీలు జారీ చేసే రేటింగులను ప్రైవేట్ కాలేజీలు ప్రతిష్టాత్మకంగా భావించి అడ్డదారిలో వాటిని పొందడం రివాజుగా మారింది. దాదాపు అన్ని ప్రైవేట్ యూనివర్శిటీలు ఇదే బాటలో గ్రేడింగులు, నాక్ రేటింగులను తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.ప్రైవేట్ యూనివర్శిటీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుతో పాటు, అంతర్గత కుమ్ములాట నేపథ్యంలో నాక్ కమిటీల పర్యటనలపై సీబీఐకు పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ వ్యవహారంలో మొదటి నుంచి కన్నేసి ఉంచిన సీబీఐ పక్కా ఆధారాలు సేకరించి నాక్ తనిఖీలు జరిగే సమయంలో దాడులు చేసి గంటల వ్యవధిలో నిందితుల్ని రిమాండ్‌కు పంపింది.నాక్ కమిటీలో తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చే వారు వచ్చేలా కేఎల్ వర్సిటీ యాజమాన్యం ముందుగానే వారితో కుమ్మక్కైంది. ఇందుకు యూజీసీ ప్రతినిధులతో ముందుగానే చర్చలు జరిపినట్టు సీబీఐ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో కేఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లు, న్యాక్ బృందంలో సభ్యులుగా ఉన్న వారిలో 10 మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. వారిని ఆదివారం తెల్లవారుజామున విజయవాడలోని సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితులకు 14 రోజులపాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో వారిని విజయవాడ కోర్టుకు తరలించారు.కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ ఎఫ్)ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ, వైస్ ఛాన్సలర్ జీపీ సారథి వర్మలు.. న్యాక్ డైరెక్టర్ ఎం. హనుమంతప్ప, న్యాక్ మాజీ సలహాదారు ఎల్. మంజునాథరావు, సలహాదారు ఎం.ఎస్. శ్యామసుందర్‌లతో కలిసి కుట్రకు పాల్పడినట్టు సీబీఐ ఎఫ్‌ఐఆర్ పేర్కొంది. వారి ద్వారా సమాచారం తెలుసుకుని తమకు అనుకూలంగా ఉండే వారిని న్యాక్ తనిఖీ బృందంలో సభ్యులుగా చేర్పించుకున్నారు.జనవరి 18, 19 తేదీల్లో హనుమంతప్ప, మంజునాథరావులు విజయ వాడ రాగా, వారికి కోనేరు సత్యనారాయణ, జీపీ సారథి వర్మలు రూ.10 లక్షలు లంచంగా ఇచ్చారు. అందులో రూ.5 లక్షలు ఎం.ఎస్.శ్యామ్ సుందర్ వాటాగా ఇచ్చారు. మిగతా రూ.5 లక్షలు హనుమంతప్ప, మంజునాథరావులు తీసుకున్నారు.వారు ఇచ్చిన సమాచారంతో వర్శిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్, హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఎ. రామకృష్ణలు గత నెల 25న ఢిల్లీలో న్యాక్ తనిఖీ బృందం సభ్య సమన్వ యకర్త రాజీవ్ సిజారియాను ఢిల్లీలో కలుసుకున్నారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం రూ.1.80 కోట్ల లంచం ఇవ్వాలని సిజారియా డిమాండ్ చేశారు. పలు దఫాలుగా జరిగిన చర్చల అనంతరం నివేదికను సమర్పించే సమన్వయకర్తకు అదనపు మొత్తం చెల్లించడంతో పాటు ఒక్కో సభ్యుడికి రూ.3 లక్షలు, ఒక ల్యాప్ ట్యాప్ చెల్లించేందుకు అంగీకరించారు. కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్ సాహు, రాజీవ్ సిజారియాలకు రూ.10 లక్షలు చొప్పున చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. వివిధ మార్గాల ద్వారా లంచం సొమ్ము ముట్టజెప్పారు.తనిఖీల సమయంలో విజయవాడ న్యాక్ సమన్వయకర్త రాజీవ్ సిజారియా మరో రూ.60 లక్షలు డిమాండు చేశారు. దీంతో మరో రూ.15 లక్షలు చెల్లించారు. కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్ సాహు లంచం సొమ్ములో 75 శాతాన్ని బంగారం రూపంలో ఇవ్వాలని అడగ్గా వాటిని అలా మార్చి చెల్లించినట్టు పేర్కొన్నారు.సీబీఐ తనిఖీలు, అరెస్టుల నేపథ్యంలో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకే షన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ శనివారం రాత్రి అనారోగ్యంతో విజయవాడ సూర్యారావుపేటలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారు.

## వ్యాపారులపై వేధింపులు వద్దు

-మొదటిపేజీ తరువాయి

రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని.. ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని... ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు. రెవెన్యూ రాబడులపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు రాగా...ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తి-వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని...అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలు చూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉగాది నుంచి పీ4 విధానం అమలు

-మొదటిపేజీ తరువాయి

చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైభవంగా రథసప్తమి

-మొదటిపేజీ తరువాయి

సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఉదయాత్పూర్వం నుండి ఎంతో ఆసక్తితో నిరీక్షిస్తున్న వేలాది మంది భక్తిపారవశ్యంతో పులకించారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

**ఆయురారోగ్యప్రాప్తి :**

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి , పాలక మండలి సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, ఎన్. సదాశివరావు, శ్రీమతి సుచిత్ర ఎల్లా, నరేష్ , శాంతా రామ్ , రాజశేఖర్ గౌడ్ , శ్రీమతి రంగశ్రీ , శ్రీమతి జానకి దేవి , వీర బ్రహ్మం , ఎస్పీ హర్షవర్ధన్ రాజు , మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ వినాయక వైన్స్ వినూత్న ఆఫర్

## లక్కు కోసం లిక్కర్



**కాకినాడ :** కాకినాడలోని వినాయక వైన్స్ నిర్వాహకులు వినూత్న ఆఫర్ ప్రకటించారు. మందు తాగండి .. థాయ్లాండ్ వెళ్లండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమ దుకాణంలో అన్నిరకాల బ్రాండ్లు దొరుకుతాయని.. మద్యం కొన్న వారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించారు. కావాల్సిన బ్రాండ్‌ను తాగడమే కాదు.. ఫ్రీగా థాయ్లాండ్ వెళ్లే అదృష్టాన్ని పరీక్షించుకోండి అంటూ ఆఫర్ ఇచ్చారు.మందుబాబులు తమ షాపులో లిక్కర్ కొంటే.. టోకెన్ ఇస్తామని.. వాటిని లాటరీ తీస్తామని చెబుతున్నారు. లాటరీలో పేర్లు ఉన్నవారికి కారు, బైక్, సెల్ఫోన్ వంటి గిఫ్టను కూడా ఇస్తామని ప్రకటించారు. లాటరీలో మొదటి బహుమతిగా.. థాయ్లాండ్ వెళ్లొచ్చు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఆఫర్ ఇప్పుడు ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసిన మందుబాబులు.. కిక్కు కోసం కాకున్నా.. లక్కు కోసం లిక్కర్ ఎక్కిస్తున్నారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ వైన్స్ నిర్వాహకులు వివిధ ఆఫర్లు ప్రకటించారు. ఇటీవల అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిచ్చాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారు. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఏపీలో చాలాచోట్ల మద్యం షాపులకు టెండర్లు వేసిన వారు బయట నుంచి అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. తక్కువ వడ్డీకి తీసుకొచ్చినా.. లక్షలకు రెండు రూపాయలు ఉంటుంది. తక్కువలో తక్కువ రూ.20 లక్షల వరకు అప్పులు చేసిన షాపులు పెట్టిన వారు ఎందరో ఉన్నారు. ఆ అప్పునకు నెలకు రూ.40 వేలు వడ్డీ అవుతుంది. ఆ వడ్డీ, సిబ్బంది జీతాలు, షాపు నిర్వహణ ఖర్చులు.. అన్నీ కలిపి నెలకు లక్ష రూపాయలకు వరకు అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.ఆ ఖర్చులన్నీ పోనూ లాభాలు రావాలంటే అమ్మకాలు భారీగా ఉండాలి. ఏదో ఆశించి టెండర్లు వేశామని.. కానీ అనుకున్న స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. అందుకే లాభాలు రాకపోయిన పర్వాలేదు.. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చినా చాలని ఇలాంటి ఆఫర్లు ఇస్తున్నట్టు మద్యం దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.


## సంపాదకీయం

# కాలుష్యంపై కానరాని హామీ!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్ఠాత్మకం కాబోతున్నాయి. పార్టీ నేతలు జైలుకు వెళ్లి రావడం, కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు ఈ నెల 5న జరుగబోతున్నాయి. అయితే బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధం గా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడం లేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశ రాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్‌కు దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశ రాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా, ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటు చూసినా కనిపించే వ్యర్థ పదార్థాలు. ఇవి కాకుండా కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేక మంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్ష సాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు ఉన్నా, లేకున్నా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెను సవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఇతర పార్టీల మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసినా, బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాల వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. ఒక్కసారి అధికారం ఇస్తే ఢిల్లీ రూపురేఖలను తాము మాత్రమే మార్చగలము అని చెప్తున్నారు. ఢిల్లీ తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న సమయంలో పొరుగునున్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేశ్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తంచేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది. దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికలలో ఏపార్టీ కూడా కాలుష్యంపై హామీ ఇవ్వకపోవడం, ఏ పార్టీ చూసినా కానీ ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు గాని కాలుష్యం లేని ఢిల్లీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు.

## బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం

# తొలి బీజేపీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి



భారతీయ జనతా పార్టీలో బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ గా ఎమ్మెల్యేగా సేవలందించిన నాయకుడు చందుపట్ల జంగారెడ్డి, ఈయన 1935, నవంబరు 18న పరకాల గ్రామంలోజన్మించాడు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా నివాసం హన్మకొండలో ఉన్నాడు. శ్రీమతి సుదేష్మాను 1953లో వివాహమాడాడు. తెలంగాణ ప్రాంతానికి హనుమకొండ నుంచే 1984 వరంగల్ జిల్లాలో కాదు అప్పటి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి కావడం విశేషం. ఇక ఆ ఎన్నికల్లో వాజ్ పాయ్, అద్వానీ వంటి బీజేపీ అగ్రనాయకులందరూ పరాజయం పాలయ్యారు. ఆ భారతీయ జనతా పార్టీ జిల్లాలో మొదటి వ్యక్తి. జంగారెడ్డి కొద్ది రోజులు ప్రభుత్వ పాఠశాలలో హయ్యర్ సెకండరీ (టీచర్) బడిపంతులుగా పనిచేశాడు. పరకాల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి ఇండిపెండెంట్ బి. కైలాసం పై గెలిచి శాసనససభలో అడుగుపెట్టాడు. ఇదే పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా మళ్ళీ భారతీయ జనసంఘ పార్టీ నుండి 1972లో పోటీచేసి పింగళి ధర్మా రెడ్డి చేతిలో ఓటమి చెందాడు. తరువాత 1978లో మళ్ళీ పింగళి ధర్మా రెడ్డి పై శాసనసభ్యునిగా మళ్ళీ భారతీయ జనసంఘ పార్టీ నుండి విజయం సాధించాడు. దీనికి వేదిక మాత్రం శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం అయింది. పరకాల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సి రిజర్వ్ కావడం మూలానా ఇద్దరు కూడా రెడ్డి సామాజికవర్గం వారు కావడం వలన పరకాల పక్కనే ఉన్న జనరల్ సీటు శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి తలపడ్డారు. 1984 లో భాజపా 543 నియోజకవర్గాలలో కేవలం రెండింటిని గెలుపొందింది ఒకటి అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ లోని హనుమకొండ కాగా, ఏకే పటేల్ అనే బీజేపీ అభ్యర్థి గెలుపొందిన గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గం రెండోది. హనుమకొండ నుంచే కాదు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి. మాజీ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్‌లో కీలక నేతగా దేశంలోనే ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దివంగత మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు పై 54వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి దక్షిణ భారతదేశం తొలి బీజేపీ తొలి పార్లమెంటు సభ్యుడుగా హనుమకొండ నుండి జంగారెడ్డి ఎంపికయ్యాడు. దక్షిణ భారతదేశం నుంచి ఆయనే తొలి బీజేపీ ఎంపీ కావడం ఓ రికార్డు. ఆ సమయంలో స్థానికుడు కావడం వలన అభిమానంతో జనం జంగారెడ్డిని ఆదరించారు. ఆ విజయం చరిత్ర పుటల్లో భద్రంగా ఉంది. 1989,1991,1996లో కాంగ్రెస్ పార్టీ నుండి కమాలుద్దీన్ అహ్మద్ చేతిలో జంగారెడ్డి భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేసి ఓటమి చెందారు. జంగారెడ్డి 87 యేళ్ళ వయసులో అనారోగ్యంతో బాధపడుతూ 2022, ఫిబ్రవరి 5న హైదరాబాదులో మరణించాడు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# లింగ అసమానతల చట్రంలో మహిళ



తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న భద్రాచలం అమ్మాయి "గొంగడి త్రిష" భారత అండర్19 టి20 ప్రపంచ కప్ క్రికెట్ జట్టులో ఆల్‌రౌండర్‌గా ఇటీవల స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభతో 59 బంతుల్లో 110 పరుగులు చేయడమే కాకుండా మూడు వికెట్లను కూడా పడగొట్టి భారత్‌కు తిరుగులేని విజయం తీసుకురావడంతో పాటు తర్వాత మ్యాచీల్లో కూడా తన సత్తా చాటి భరతమాత చేతికి కప్ అందించడంలో ప్రధాన భూమిక పోషించి సగర్వ పుత్రికగా జట్టులో సుస్థిర స్థానంతో పాటు భారతీయుల, ముఖ్యంగా తెలుగు ప్రజల మన్ననలు పొందగలగడం హర్షదాయకం. అదే విధంగా వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన "దీప్తి జివాంజీ" అనేక ఛీత్కారాలు, హేళనలు, ఒడుదుడుకులను అధిగమిస్తూ సెప్టెంబర్-2024లో నిర్వహించిన ప్యారిస్ పారాలింపిక్స్‌లో 400 మీ పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకం గెలిచి తన సత్తా చాటడం, ఇటీవల భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ పురస్కారం పొందడం చూసాం. ఈ విధంగా క్రీడారంగంలో రాణించిన బాలికలు, మహిళల సంఖ్య వేళ్ల మీద లెక్కించే విధంగా ఉంటున్నది. భరతమాత ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యల్లో సామాజిక, లింగ, ఆర్థిక, పెంపక అసమానత కూడా ఉండడం విచారకరం. ఆడ బిడ్డ పుట్టిన క్షణం నుంచి పెంపకం, విద్యాభ్యాసం, ఆదరణ, లైంగిక వేధింపుల సమస్యలు, అవకాశాల కల్పన, ప్రోత్సాహం, సామాజిక గుర్తింపుల్లో తల్లితండ్రులు, పౌర సమాజ అసమానతల వివక్షలో నలిగి వంటింటికి, పిల్లల్ని కనే యంత్రంగా మాత్రమే వినియోగించబడుతున్నది. భారత దేశవ్యాప్తంగా లింగ వివక్ష సర్వత్రా వ్యాపించింది. బాలికలను మహిళా లోకాన్ని క్రీడల వైపుకు ఆకర్షించడానికి ప్రతి ఏట 05 ఫిబ్రవరి రోజున "జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం (నేషనల్ గర్ల్ అండ్ వుమెన్ స్పోర్ట్స్ డే)" నిర్వహించడం 1987 నుంచి ప్రారంభం అయ్యింది. క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న బాలికలు, మహిళలను ప్రోత్సహించడం, క్రీడా నైపుణ్యాలను సరైన శిక్షణల ద్వారా పెంపొందించడం, వారిలో దాగి ఉన్న అనంతమైన శక్తియుక్తులను బహిర్గత పరచడం లాంటి అంశాలను చర్చించడం, అవగాహన పర్చడం జరుగుతుంది. క్రీడలతో ఆత్మ గౌరవం, విశ్వాసం, స్థిరత్వం, క్రీడాస్ఫూర్తి, శారీరక - మానసిక పటుత్వం, సంపూర్ణ ఆరోగ్యం, సమాజ గుర్తింపు, ఉద్యోగాలు, అవార్డులు లాంటివి ఒనగూడుతాయి. పాఠశాల దశలోనే బాలికలను క్రీడల పట్ల ఆకర్షించడం, వారు చూపుతున్న ఆసక్తిని బట్టి క్రీడల్లో కోచింగ్ ఇస్తూ, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతూనే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ క్రీడాకారిణిల స్థాయికి తీసుకురావడం మనందరి కర్తవ్యం అని తెలుసుకోవాలి. క్రీడాకారిణిలు ఆట స్థలంలో నేర్చుకున్న క్రీడాస్ఫూర్తి తమ జీవిత కాలంలో కూడా నిలదొక్కుకోవడానికి, విజేతలుగా నిలవడానికి దోహదపడతాయని గమనించాలి. క్రీడారంగంలో చేరిన బాలికలు, మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు, వివక్షపూరిత ప్రవర్తనకు గురికావడం, కుటుంబాల అభ్యంతరా లు, బాడీ షేమింగ్ దురాచారం, నిధుల కేటాయింపులో వివక్ష, కవరేజ్ చేయడంలో తేడాలు, స్పాన్సరర్స్ దొరక్క పోవడం, దాదాపు 65 శాతం వరకు లైంగిక వేధింపులు, బలవంతపు పెళ్లిళ్లు చేయడం, క్రీడాభివృద్ధి వసతుల లేమి లాంటి ప్రతిబంధకాల నడుమ స్త్రీ సమాజం క్రీడల్లో చూపాల్సింతగా ప్రతిభను ప్రదర్శించడం లేదు. భారత క్రీడా క్షేత్రంలో తమ సత్తాను చాటుతూ అంతర్జాతీయ మైదానాల్లో మెరిసి పతకాలతో మురిసిన మహిళామణులు ఎందరో ఉన్నారు. మేరీ కోమ్(బాక్సర్), కరణం మల్లేశ్వరీ(వెయిట్ లిఫ్టింగ్-రాజీవ్ గాంధీ ఖేల్ రత్నా), పి వి సింధూ (బ్యాడ్మింటన్), దూటీ చంద్?(అథ్లేట్), సానియా మిర్జా (టెన్నీస్), సైనా నెహవాల్(బ్యాడ్మింటన్), సాక్షి మల్లిక్(కుస్తీ), మీరాభాయి చాను(వెయిట్ లిఫ్టింగ్), మను బాకర్(షూటర్), పి టి ఉషా (రన్నర్), దీపా కర్మాకర్(జిమ్నాస్టిక్), మిథాలీరాజ్(క్రికెట్), హిమా దాస్(అథ్లెట్) లాంటి ఎందరో క్రీడాకారిణిలు తమ సత్తాను చాటి ప్రపంచ స్థాయి క్రీడల్లో పతకాలు పొందారు. ఆసక్తి, క్రీడా నైపుణ్యాలు మెండుగా ఉన్న ఎందరో మహిళలు, బాలికలు ప్రోత్సాహం కరువై ఇంటికి మాత్రమే పరిమితం అవుతున్నారు. నేటి ఆధునిక సమాజంలో తల్లితండ్రులు, పౌర సమాజం బాలికలను, మహిళలను క్రీడా క్షేత్రంలోకి దించుతూ, తగు సౌకర్యాలను కల్పిస్తూ, మరో పివి సింధు లేదా కరణం మల్లేశ్వరీల వారసులను తయారు చేయడానికి కృషి చేయాలని కోరుకుందాం.

# భీష్మాద్వాదశి వ్రత మహాత్మ్యం



మాఘ శుక్ల సప్తమి మొదలు ఏకాదశి వరకు గల ఐదు రోజులను భీష్మ పంచకాలుగా భావిస్తారు. భారత యుద్ధం సమయంలో క్షతగాత్రుడై, దక్షిణాయనంలో ప్రాణం వదలడానికి ఇష్టం లేని భీష్ముడు ఉత్తరాయణం వచ్చే వరకూ, అంపశయ్యపై పరుండి ఉండి, మాఘ శుక్ల సప్తమి నుండి ఐదు రోజులలో రోజుకొక ప్రాణాన్ని విడనాడారని చెపుతారు. కాలనిర్ణయ చంద్రిక, నిర్ణయ సింధు, ధర్మసింధు, కాల మాధవీయం మున్నగు గ్రంథాలు మాఘ శుద్ధాష్ట మిని భీష్మ నిర్యాణ దినంగా చెపుతున్నాయి. కార్తీక బహుళ అమావాస్య నాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించబడుతుంది. కార్తీకమాసంలో రేవతీ నక్షత్రంనాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబారానికి పయనమైనట్లు భారతంలో ఉంది. కార్తీక పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రం అవుతుంది. కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధ త్రయో దశి అవుతుంది. రాయబారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినాపురంలో కొద్ది రోజులున్నాడు. వస్తూ కర్ణునితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడు జ్యేష్టా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగలదని కర్ణునికి చెపుతాడు. భీష్ముడు అంశయ్యపై యాభై ఎనిమిది రోజులు ఉన్నట్లు భారతంలో స్పష్టపరచబడింది. భీష్మాచార్యులు యుద్ధం చేసింది పది రోజులు. భారత యుద్ధం ప్రారంభమైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్ధాష్టమి. అదీగాక భారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయునికి తత్త్వోపదేశం చేస్తాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది. ఆ దినాననే గీతా జయంతి (భగవద్గీత పుట్టినదినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. కనుక మాఘ శుక్లపక్ష అష్టమియే భీష్మనిర్యాణ దినంగా భావిస్తారు. మహాతపస్వి అయిన భీష్ముడు పితృభక్తికి, ఇచ్చినమాట నిలబెట్టు కోవడానికి, శౌర్యసంపదకు ఓ గొప్ప ఉదాహరణ. అపారమైన శాస్త్రవిజ్ఞానాన్ని, ధర్మతత్వాన్ని, పరమాత్మతత్వాన్ని కూడా చక్కగా అవగతం చేసుకున్నాడు. అంపశయ్య మీద ఉన్నప్పుడు కృష్ణ భగవానుడి ప్రోత్సాహంతోనే ధర్మరాజుకు గొప్పజ్ఞానాన్ని ప్రబోధించాడు. వర్ణాశ్రమ ధర్మాలు, రాజ ధర్మాలు, ఆపద్ధర్మాలు, మోక్ష ధర్మాలు, శ్రాద్ధ ధర్మాలు, స్త్రీ ధర్మాలు, దాన ధర్మాలు, ఇలాంటి ఎన్నెన్నో ధర్మాలను గురించి ధర్మరాజుకు ఉన్న ధర్మసందేహా లన్నింటినీ తీర్చి సమాధానా లిచ్చాడు భీష్ముడు. ఆనాడు ధర్మరాజుకు ఉపదే శించిన విష్ణు సహస్రనామాలు ఈనాటికీ ప్రజల నాలుకల మీద నానుతూనే ఉన్నాయి. పద్మపురాణంలో, హేమాద్రి వ్రత ఖండంలో భీష్మాష్టమి గురించి చెప్పబడింది. భీష్మాష్టమి రోజున భీష్మునికి తిలాంజలి సమర్పించే వారికి సంతాన ప్రాప్తి కలుగు తుందని విశ్వాసం. ఈనాడు భీష్మునికి తర్పణం విడవాలని స్మృతి కౌస్తుభం తెలుపుతున్నది. కృత్యసార సముచ్చయాధారంగా భీష్మాష్టమి శ్రాద్ధదినం. భీష్మ ద్వాదశి వ్రతం ఈ దినాననే ప్రారంభిస్తారని నిర్ణయ సింధువు స్పష్టపరుస్తున్నది. భీష్మాష్టమి భారత దేశమంతటా జరుపుకోవాల్సిన పర్వమని వ్రతోత్సవ చంద్రిక సూచిస్తున్నది. కొందరు పంచాంగకర్తలు ఈనాటి వివరణలో నందినీ పూజ, భీష్మాష్టమిగా పేర్కొంటారు. "వైయాఘ్ర సద్య గోత్రాయ సాంకృత్య ప్రవరాయచ, అపు త్రాయ తదామ్యే తజ్జలం భీష్మాయవర్మణే, వసూ నామావతారాయ శంతనోరాత్మజా యచ, అర్ఘ్యం దదామి భీష్మాయ ఆబాల బ్రాహ్మచారిణి". అంటూ ఈదినం నాడు భీష్ములకు తర్పణం విడవాలని అమాదేర్ జ్యోతిషి పేర్కొంటున్నది. ఈనాడు తర్పణం శ్రాద్ధం చేసిన వారికి సంవత్సర పాపం నశిస్తుందని భావన.

# కొండ పోరంబోకు స్థలం పై కబ్జాదారుడి కన్ను





**అక్రమంగా గడ్డి కుప్ప ఏర్పాటు**

**అధికారులు స్పందించి గడ్డి కుప్పని తొలగించాలి**

**స్థలాన్ని దేవుని కార్యకలాపాలకు అప్పగించాలి**

**అధికారులకు గూనానపేట గ్రామస్తులు, శ్రీరామ యూత్ కమిటీ వినతి**

**పొందూరు , ఫిబ్రవరి 4 :** పొందూరు మండలం తండ్యాం పంచాయతీ గూనానపేట గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ ఆలయం ప్రాంగణం వద్ద ఉన్న సర్వే నెంబర్ 180 లో సుమారు 6 సెంట్ల కొండ పోరంబోకు స్థలంపై ఓ కబ్జాదారుడి కన్ను పడింది. దేవుని కార్యకలాపాలైన భజనలు,భోజనాలకు వినియోగించే ఆ స్థలంలో గడ్డి కుప్ప ఏర్పాటు చేసి కబ్జా చేసేందుకు ఓ వ్యక్తి పాల్పడ్డాడు. ఎవరైనా ఆధ్మాత్మిక చింతనను కలిగి దేవునికి సేవ చేసే దిశగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తారు కానీ అందుకు భిన్నంగా దేవుని కార్యకలాపాలకు వినియోగించే ఆ స్థలాన్నే ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రావిచెట్టు ఉన్న ఆ స్థలంలో జెసిబీ తో తొలగించి గడ్డి కుప్ప ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే గడ్డి కుప్పను తొలగించాలని ఆలయ పూజారి తవుడు స్వామి,మెదర మెట్ల సుందర రావు ,శ్రీ రామ యూత్ కమిటీ డిమాండ్ చేశారు. మండల తహశీల్దార్ స్పందించి సమస్యకు పరిష్కారం కల్పించాలని , కబ్జాకు గురవుతున్న ఆ స్థలాన్ని దేవాలయ కార్యకలాపాలకు ఉపయోగించేలా అప్పగించాలని కోరారు.



## హంసవాహిని పుస్తక బహూకరణ



**పొందూరు, ఫిబ్రవరి 4:** తెలుగు రచయితల వేదిక(శ్రీకాకుళం) ఆధ్వ ర్యంలో తాజాగా ప్రచురించిన హంసవాహిని(కవితా సమాహారం) పుస్తకాన్ని స్థానిక ఎస్.బి.ఐ చీఫ్ మేనేజ ర్, తెలుగు భాషాభిమాని సి. హెచ్.ప్రసాదరావుకు స్థానిక నామ విజ్ఞాన వేత్త,ఎన్.బి.టి క్లబ్ జీవితకాల సభ్యులు వాంద్రంగి కొండలరావు బుధవారం బహుకరించారు.అలాగే కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య అవార్డు గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు రాసిన "ఈ కాలం పిల్లాడు"(బాలల నవల)ను కూడా ఈ సందర్భంగా అందజేశారు.తెలుగు భాషా, సంస్కృతులను పరిరక్షించుకోవలసిన గురుతర బాధ్యత సమాజంపై ఉందని చీఫ్ మేనేజర్ ప్రసాదరావు వ్యాఖ్యానించారు.విద్యార్థులు, తలిదండ్రులు, ఉపాధ్యాయులు, అలాగే భాషా సాంస్కృతిక శాఖ గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు తగు కృషి చేయగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.తెలుగు రచయితల వేదిక సభ్యులను, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రత్యేక పారిశుద్ధ్యం డ్రైవ్‌లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్




**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పురపాలక సంఘం పరిధిలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పురపాలక సిబ్బంది నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1 వ వార్డు రామకృష్ణ పురం 7 వ వార్డు 12 వవార్డ్ పటేల్ నగర్ 19 వ వార్డు భావనారాయణ స్వామి ఆలయం 25 వార్డు విజయలక్ష్మి పురం నందు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కమిషనర్ చెప్పారు పట్టణం లో పారిశుధ్యం మెరుగుపడే విధంగా ఒక ప్రణాళిక రూపొందించి పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు డ్రైనేజీలలో పూడిక తీత పనులు దోమల నియంత్రణకు ఫాగింగ్ నిర్వహించడం రోడ్ల మార్జిన్ లయందు పిచ్చి మొక్కల తొలగింపు లార్వా నియంత్రణకు ఆయిల్ బాల్స్ ను ఏర్పాటు చేయటం వంటివి ఈ ప్రత్యేక డ్రైవ్ లో నిర్వహించామని కమిషనర్ ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సి హెచ్ కరుణ సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు


## ఎమ్మెల్యే లిమామిడి గోవిందరావుని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు..



**పాతపట్నం ఫిబ్రవరి04, ప్రజా జ్యోతి న్యూస్** శ్రీకాకుళం జిల్లా బిజెపి నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన సిరిపురం తేజేశ్వరరావు బిజెపి నాయకులు కలిసి పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుని మర్యాద పూర్వకంగా కలిశారు.జిల్లా సమస్యలపై, బిజెపి కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు తదితర విషయాలపై చర్చించుకున్నారు.ఈయనతో పాటు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావుగారు జిల్లా నాయకులు, పాతపట్నం 5 మండలాల బీజేపీ మండల ప్రెసిడెంట్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూర్యభగవానుడిని దరించుకున్న పొందూరు జూనియర్ సివిల్ జడ్జి

**– ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**



**పొందూరు , ఫిబ్రవరి 4:** రథ సప్తమి సందర్భంగా శ్రీకాకుళం పట్టణం అరసవిల్లి లో వెలసియున్న శ్రీ సూర్యనారాయణ స్వామిని పొందూరు జూనియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు ఆలయమర్యాదలతో స్వాగతం పలుకుతూ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చీకటి అలుముకున్న ప్రపంచానికి నిత్యం తన వెలుగులతో చీకటిని మాయం చేసే శక్తి సూర్యభగవానుడికి ఉందన్నారు. సూర్య భగవానుని సప్త కిరణాలు భూమిని తాకడం వల్ల అందరికి విశేషమైన తేజస్సు,ఆరోగ్యము, ఉత్సాహం కలుగుతాయని తెలిపారు. ఆ సూర్య భగవానుడి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని , ప్రజలులందరికీ అష్టైశ్వర్యాలు ,సుఖ సంతోషాలను ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.

## ఆరోగ్య ప్రదాత సూర్యభగవానుడు

**– రథసప్తమి వేడుకల్లో జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్**



**శ్రీకాకుళం ,ఫిబ్రవరి 4:** రధసప్తమి సందర్భంగా అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి వారి రాష్ట్ర పండగ వేడుకుల్లో జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని అనంతరం మీడియాతో మాట్లాడారు . ప్రత్యక్ష దైవం ఆదిత్యుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శ్రీకాకుళం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర పండగా రథసప్తమి వేడుకులు అంగరంగ వైభవంగా జరిగేలా అవకాశం కలించిన ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి శ్రీకాకుళం ప్రజానీకం తరుపున ధన్యవాదములు తెలియజేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం బాగా పనిచేసిందన్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, మండలాల ముఖ్యనాయకులు తాటిరాజ్ కూర్మారావు, వాడవలస సురేష్ కుమార్, చిట్టి భాస్కర్, ముంగి జగదీశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి జీవన విధానాలను అలవరుచుకోవాలి

**– కాన్సర్ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయలక్ష్మి**



**పొందూరు ,ఫిబ్రవరి 4 :** విద్యార్థులు మంచి జీవన విధానాలను అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయలక్ష్మి అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు కాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్సర్ ప్రాణాంతక వ్యాధి అని , దీని పట్ల ప్రతీ ఒక్కరూ అవగన కలిగి ఉండాలన్నారు. దైనందన జీవితం లో వస్తున్న మార్పులు ,చెడు అలవాట్లు వలన క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. రేడియేషన్ వాన ,ప్లాస్టిక్ వినియోగం,మానసిక ఒత్తిడి కారణంగా అభివృద్ధి చెందిన ,చెందుతున్న దేశాల్లో అధికంగా ఎక్కువ శాతం కాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి జీవన విధానాలు అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భోధన , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు పామిడి ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ శివ కార్తికేయ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్లు డైరీలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేఖరి పామిడి గోపాల్ ఫోర్ కెమెరాకు వజ్రకరూరు డ్యూటీ కి వెళ్తున్న ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి మరియు ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్లు మరియు డైరీల ఆవిష్కరణలో పాల్పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పామిడి ఓబులేసు మరియు రెడినర్స్ మరియు పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది

## పామిడి పట్టణంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణంలోని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీ నారాయణ స్వామి, శివ పంచాయతన నగరేశ్వర స్వామి దేవాలయాల్లో రథసప్తమి సూర్య జయంతి వేడుకలు ఘనంగా చేపట్టారు. లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం లో అభిషేక పూజలు చేశారు. విష్ణు సహస్ర నామ పారాయణం గవించారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవం చేశారు. మంగళ వాయుద్యాలు, సరస్వతి విద్యమందిరం విద్యార్థుల కోలాటల మధ్య జరిగింది.దర్శనం చేసుకున్న వారిలో పంచాయత్ కార్యదర్శి గోపాల్, టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర చౌదరి వైద్యులు శివ కార్తీక్ రెడ్డికమలాదర్, రాఘవేంద్ర, ఆలయ ట్రస్టీ సాయిప్రకాష్ ఉన్నారు ,నగరేశ్వర దేవాలయంలో సూర్య జయంతి సందర్భంగా సూర్యుని విగ్రహానికి అభిషేక, పూజలు సనాతన బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగరాజా రావు ఆధ్వర్యంలో జరిగాయి వారు నిర్వహించారు.


## వ్యవసాయ రంగాల్లో రైతులు ఏ పంట వేస్తే అధిక దిగుబదులు



ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి ఆరో వార్డు లో ఈస్ట్ వెస్ట్ కంపెనీ వారు పేడాడ. నరసింగరావు గారు రైతు సదస్సు తమ్మినేని.సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయ రంగాల్లో రైతులు ఏ పంట వేస్తే అధిక దిగుబదులు వస్తుంది అనే అంశంపై రైతులకు అవగాహనకల్పించి సీడ్ విత్తనాలకు సంబంధించిన వివరాలను మరియు వాటి వలన కలిగే ఉపయోగాలు,సౌలభ్యం కోసం వివరించడం జరిగింది.విత్తనాలు ప్రభుత్వం నుండి తక్కువ ధరకు కొనుగోలు చేస్తుంది అని దీనినీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏమియన సమస్యలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రించండి అని అన్నారు.అని అన్నారు ఈ కార్యక్రమం లో సనపల.రాజు, శ్రీనివాస రావు మరియు గ్రామ రైతాంగం,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యభగవానుడికి క్షీరాభిషేకం

**ఘనంగా శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో రథసప్తమి వేడుకలు**





**పొందూరు , ఫిబ్రవరి 4 :** సకల జీవరాశులకు ప్రత్యక్షం దైవం సూర్యనారాయణ స్వామి జయంతి సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి చంద్ర శేఖర్ శర్మ సూర్యనారాయణ స్వామికి వేద మంత్రాలతో క్షీరాభిషేకం , పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వేకువజామున ఆలయ ప్రాంగణం చేరుకుని స్వామి దర్శనం చేసుకున్నారు. దీంతో ఆ ప్రాంగణం అంతా ఆదిత్యుని నామ స్మరణతో మారు మ్రోగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చంద్ర శేఖర్ శర్మ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయం ప్రకారం సూర్య భగవంతుడి ఆరాధనకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. ఈ లోకంలో శ్రీస్తీయ్,స్థితి ,లయ లు అతని కారణం వల్లనే జరుగుతున్నాయని అన్నారు. మనిషి కంటికి కనిపించే ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం ద్వారా దీర్ఘ కాలిక ఆరోగ్య భాధలు తొలగుతాయని ,అష్ట ఐశ్వర్యాలు , ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని తెలిపారు.

# ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..

**అవుట్ పేషెంట్ విభాగంలో వైద్య సేవలు పై ఆరా..**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పీ. ప్రశాంతి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, పిల్లల వార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు కోసం దిగువ, మధ్య తరగతి ప్రజలు వైద్య సేవలు పొందేందుకు రావడం జరుగుతుందని తెలిపారు. వారికి వైద్య సేవలు అందించేందుకు వైద్య, వైద్యేతర సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అందులో భాగంగా వైద్య అధికారులు, ఇతర అనుబంధ విభాగాల సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. జనరల్ వార్డు ను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. జనరల్ వార్డ్ మెడిసిన్ విభాగం లో ఉదయం షిఫ్ట్ లో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది గైర్హాజరుపై అటెండన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం పిల్లల వైద్య సేవల విభాగాన్ని సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసిన్ విభాగం కి చెందిన ఇద్దరు గైర్హాజరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలోని వైద్యులు సేవలు అందిస్తున్నట్లు, ఈ క్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్



ఇరువురి అనుమతితో సెలవు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి గా సూపరింటెండెంట్ కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని, ఎటువంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పిల్లల విభాగంలో వైద్య సేవలు అందించే విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. లక్ష్మి సూర్య ప్రభ , కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి. భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణంలో కానిస్టేబుల్ మెయిన్స్ మరియు %==దీ% గ్రూప్ డి ఉచిత కోచింగ్ సెంటర్ స్థానిక గుంతకల్ పట్టణంలో మొట్టమొదటిసారిగా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య %ఙఖీ×% ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8 వతేదీ నుంచి సమయం సాయకాలం 4%ూవీ% నుండి 8 %ూవీ% వరకు శ్రీ సాయి డిగ్రీ ఉమెన్స్ కాలేజ్ (మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా) పోలీస్ కానిస్టేబుల్స్ మెయిన్స్ కి అర్హత సాధించిన మరియు %==దీ% గ్రూప్ డి అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత కోచింగ్ సెంటర్ నిర్వహించబడును గుంతకల్ పట్టణం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఎంతో అనుభవ%శీ%తులు చేత ఈ కోచింగ్ సెంటర్ నిర్వహించబడును కాబట్టి దూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం లేనివారు నిరుపేద నిరుద్యోగ యువతీ యువకులు చక్కటి ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ తెలియజేయడం జరిగింది

## తిరుమలలో వైభవంగా జరుగుతున్న రథసప్తమి వేడుకలు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ





**గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ అరుణ** తిరుమలఫిబ్రవరి 4 మంగళవారం జగతికి వెలుగులు పంచే దినకరుడి పండుగ రథసప్తమి అంగరంగ వైభవంగా తిరుమలలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై స్వామివారిని దర్శించుకుని సప్త వాహనాలను కనులారా తిలకించారు రథసప్తమి వేడుకలు కనులపండువగా సాగుతున్నాయి ఇవాళ సప్త వాహనాలపై శ్రీవారు భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత సూర్యప్రభ వాహనంపై తిరుమాడవీధుల్లో మలయప్ప స్వామిని ఊరేగించారు.ప్రత్యేక ఏర్పాట్లు చేసిన టీటీడీ అంతకుముందు టీటీడీ అధికారులు వాయువ్య దిశలో సూర్యప్రభ వాహనాన్ని నిలిపి సూర్య కిరణాలు తాకిన వెంటనే వాహన సేవలను ప్రారంభించారు. తిరుమలేశుడ్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చలి, ఎండ, వర్షానికి ఇబ్బంది లేకుండా గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. 130 గ్యాలరీల్లో ప్రత్యేకంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తులకు నిరంతరాయంగా టీ, కాఫీ, పాలు, మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర, పొంగలి అందిస్తున్నారు . గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ఉన్నవారి కోసం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాల పర్యవేక్షణకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు.

# శ్రీ మద్దిక్షేత్రంలో పోటెత్తిన భక్తులు..

**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం సందర్భంగా అభక్తులు పోటెత్తారు. దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతాలనుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తమలపాకులతో విశేష పూజలు జరిగాయి. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం మరియు రథసప్తమి కావడంతో దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు బారులుదీరి దర్శించుకొన్నారు. భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు శ్రీస్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ మద్ది ఆంజనేయ స్వామి తమ కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు కొలుస్తారు. మద్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణ



1,66,132 రూపాయలు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో ఆర్వి చందన తెలిపారు. సుమారు 1800 మంది భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం లో అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా దేవస్థానం పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్



**గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ అరుణ** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు మంగళవారం కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ హాజరై జనసైనికులతో కలిసి పేదలకు అన్నం వడ్డించారు. ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమం లో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణశేఖర్,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు కుంచె రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు

## పేకాట శిబిరం పై దాడి 11 మంది అరెస్ట్..

**సామర్లకోట, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** సామర్లకోట పోలీసులుపేకాట స్థావరం పై మెరుపు దాడి చేసి 11 మందిని అరెస్టు చేశారు. సామర్లకోట మండలం జి. మేడపాడు లో పేకాట ఆడుతున్న 11 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 12,800 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ..



**బుట్టాయిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** హైదరాబాదులో ఈనెల 7వ తేదీన జరగనున్న లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరంలో ఎంఎస్పి నాయకులు బొబ్బర ఎలిషా మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హైదరాబాదులో ఈనెల 7వ తేదీన జరగనున్న లక్ష డప్పులు , వేల గొంతుకల కార్యక్రమాన్ని మాదిగ సోదరులందరూ కలిసికట్టుగా విచ్చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బుట్టాయిగూడెం మండలంలో ఐదు గ్రామాల నుంచి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున సంకను డప్పు వేసుకుని తరలి రావాలని పిలుపునిచ్చారు.సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఆగస్టు 1 తేదీన దేశంలో ఉన్న రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చుని తెలపడం జరిగిందని తెలిపారు.రాష్ట్రాలు మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలంటే తప్పనిసరిగా వర్గీకరణ జరిగి తీరాల్సిందేనని ఈ సందర్భంగా సిద్దు మాదిగ పేర్కొన్నారు. వర్గీకరణ జరిగితే ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గల్లా రవి మాదిగ, చాపల రాజేంద్ర బాబు మాదిగ, ఎంఎల్ఎఫ్ నాయకులు జాన్ సుందరం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఆమోదముద్ర తెలిపిన.. తెలంగాణ ముఖ్యమంత్రి కి అభినందనలు..



**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్యాబినెట్ ఎస్సీ వర్గీకరణ ను ఆమోదించడంపై ఆంధ్రప్రదేశ్ మాది హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) శ్రేణులు, మరియు మాదిగ ఇతర 59ఉప కులాలు హర్షం వెలుబుచ్చాయి. జంగారెడ్డిగూడెం ఎస్సీ లు ఆధ్వర్యంలో మంగళవారం బాబు జగజీవన్ రావ్ విగ్రహం వద్ద బాబు జగజ్జీవన్ రామ్,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ ఆమోదముద్ర తెలియజేయడంపై హర్షం ప్రకటించాయి. ఎన్నో ఏళ్లుగా మాదిగ మరియు 58 కులాలు పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమం చేపట్టి మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎస్సీ ఉప కులాల విద్యార్థులు, నిరుద్యోగులు ఆశలు నెరవేరాయని అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం నేటితో తెలంగాణలో సాధ్యమైందని దీనికి కారకులైన అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆమోదముద్ర తెలియజేయడం పట్ల హర్షం తెలుపుతున్నట్లు మాజీ జడ్పిటిసి, ఎమ్మార్పీఎస్ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టు,కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు ఈ రాష్ట్రంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేసే దిశగా రాష్ట్రక్యాబినెట్లో ఆమోదముద్ర తెలియజేసి వెంటనే ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేసి ఇక్కడున్న నిరుద్యోగులకు విద్యార్థులకు ఎస్సీలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని ఎస్సీ సోదరులు తరఫున డిమాండ్ శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, తెలుగుదేశం నాయకులు బొబ్బర రాజుపాల్ కుమార్, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పెసరగంటి జయరాజు,దళిత హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు లాగు రవిబాబు, ఆరో వర్డ్ కౌన్సిలర్ నీకూరి కిషోర్ కుమార్,28 వార్డు కౌన్సిలర్ కనుమూరి లావణ్య, ఏడో వార్డు కౌన్సిలర్ దిరిసిపోము ధనలక్ష్మి, తెలుగుదేశం యువత చింతలపూడి నియోజకవర్గ ఎస్సి సెల్ కార్యదర్శి మద్దిపాటి ఉదయ్ కుమార్, మాజీ వార్డ్ మెంబర్ కొలుకులూరి సత్యనారాయణ, మాజీ సొసైటీ ఉపాధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరావు,మల్లిపూడి రవికుమార్, కొండపల్లి పండు,దున్న శివ, ఉ ల్లాపు రవి, ఉండ్రాజు వరకు ఇజ్రాయిల్, వసంతాటి మంగరాజు,ముప్పిడి ఏలి, కడిమి కిరణ్, దుదె దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

**వై.యస్.ఆర్.సీ.పీ "ఫీజుపోరు" ర్యాలి**

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కూటమి ప్రభుత్వంలి విద్యార్థుల ఫీజు బకాయిలకు సంబంధించి 3900 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల పక్షాన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తూ విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఉదయం 10:00 గంటలకు అనంతపురము లోని "జిల్లా పరిషత్ కార్యాలయం" వద్ద ఉన్న దివంగత మహానేత డాఎఎ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుంచి ర్యాలీ కార్యక్రమం ప్రారంభమై కలెక్టరేట్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. ?కావున,ఈ కార్యక్రమంలో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు కార్యకర్తలు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని మనవి. గమనిక: బుధవారం రోజు ఉదయం 10:00 గంటలకు అందరూ జిల్లా పరిషత్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని విజ్ఞప్తి.



# ప్రజల జీవన శైలి మారితే ఎలాంటి వ్యాధి అయిన దరిచేరదు

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే జీవన శైలిలో మార్పు రావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు మున్సిపల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు దుర్వ్యసనాలకు దూరంగా ఉండి క్యాన్సర్ ముప్పును నిరోధిద్దాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని నినదించారు అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ ను ఎదుర్కోవడానికి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు రావాలని కలెక్టర్ తెలిపారు చెడు వ్యసనాలకు అలవాటు చేసుకోవద్దని కోరారు క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే అరికట్టగలమని తెలిపారు వ్యాధి దశ దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు సమతుల్య ఆహారం తీసుకుంటూ మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవాలని పేర్కొన్నారు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై క్యాన్సర్ వ్యాధికి గురి కావద్దని చెప్పారు నిండు నూరేళ్లు జీవించాలంటే మీ ఆరోగ్యం మీ అలవాట్లు, జీవనశైలిలో మార్పు ద్వారానే వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టగలమని కలెక్టర్ చెప్పారు ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు లేనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు జీవనయానంలో మార్పుల కొరకు వ్యాయామం చేస్తూ సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమించి





సర్వసాధారణంగా ప్రజలలో అధిక సంఖ్యలో నమోదయ్యే బిపి షుగర్ వ్యాధులనుంచి బయటపడవచ్చని కలెక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా డి ఆర్ డి ఎ పీడీ పద్మ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు ఎన్ సి డి సి డి డాక్టర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి కష్టాలు లేకుండా జాగ్రత్తలు

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంకవరం మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్ లో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పర్వత రాజు బాబు అధ్యక్షతనలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటికి లోటు లేకుండా చర్యలు చేపట్టాలని గ్రామాల్లో ఎక్కడ కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు అదేవిధంగా గ్రామంలో గల వివిధ పారిశుధ్య సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేసేందుకు ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎస్ శర్మ జెడ్పిటిసి తురం మల్లేశ్వరి వైస్ ఎంపీపీ ధారా వెంకటరమణ మండల తాసిల్దార్ తాతారావు సర్పంచులు రామిశెట్టి ఏసుబాబు కోనిశెట్టి మాణిక్యం దూడల రామస్వామి,మండల విద్యాశాఖ అధికారి ఎస్ వి రమణ మండల వైద్యాధికారి ఆర్ వి వి సత్యనారాయణ హౌసింగ్ ఏ ఈ శివశ్రీ, ఎలక్ట్రికల్ ఏఈ భగత్ కుమార్ వెలుగు ఏపిఎం శ్రీనివాస్ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఏ పీ ఓ శ్రీనివాస్, ఐసిడిఎస్




సూపర్వైజర్ అరుణశ్రీ, ఈవో అండ్ పిఆర్డిఓ చక్రవర్తి సెక్రటరీలు భవాని శంకరుడు ఎంపీటీసీలు చొప్ప రాంబాబు చల్ల సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అన్నవరం కొండపై రథసప్తమి వేడుకలు

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్** బిఎస్వీ ప్రసాద్ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అన్నవరం కొండపైన వార్షిక కళ్యాణ వేదిక వద్ద రథసప్తమి సందర్భంగా మంగళవారం ఉదయం 8:30 నుండి సూర్య నమస్కారలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు వ్రత పురోహితులు మరియు దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్ ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు తో విగ్నేశ్వరపూజ నిర్వహించిన సందర్భంగా భక్తులు గ్రామస్తులు విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు సూర్య భగవానుడికి వివిధ ఆసనాల్లో సూర్య నమస్కారాలు గావించి మంత్ర పుష్పాలు సమర్పించి పిడకలపై వండిన క్షీర అన్నం పరవన్నం సూర్యభగవానుడికి నైవేద్యంగా చేసి భక్తులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు కోట సుబ్బయ్య కళ్యాణబ్రహ్మ చామర్తి కన్నబాబు పాలంకి పట్టాభిరామమూర్తి ఏఈవోలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ఆలపాటి రాజేంద్ర గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్ కృష్ణ,** గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేతలు కృషి చేయాలని ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆలపాటి గెలుపు కోసం మంగళవారం విజయవాడ భవాని పురంలోని ఎన్డీయే కార్యాలయంలో టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య , టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎమ్మెస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతా ఉల్లా,జనసేన స్టేట్ సెక్రెటరీ అమ్మిశెట్టి వాసు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఇతర ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఉండటం వల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, మోదీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. పట్టబద్రుడైన ప్రతి వ్యక్తిని గుర్తించి వారిని స్వయంగా కలిసి ఓటరు నమోదు తో పాటు ఓటేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో పదివేల మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు చేసినందుకు ఎన్డీయే కూటమి నేతలను, కార్యకర్తలను అభినందించారు. కూటమి లో ఉన్న నాయకులు ఏకతాటిపైకి వచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ ఎన్డీయే కూటమినేతలందరం అన్నదమ్ముల వలె కలిసి మెలసి పనిచేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు, గుడివాడ నరేంద్ర రాఘవ, అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆధ్యాత్మిక చింతనతోనే ఆనందమయ జీవితం - జేగురుపాటి ..





**పాతపట్నం ఫిబ్రవరి04, ప్రజా జ్యోతి న్యూస్.** ఆధ్యాత్మిక చింతన తోనే ఆనందమయ జీవితం సాధ్యమవుతుందని, శివరామ దీక్షితుల వారి అచల గురు పీఠం పీఠాధిపతి నిర్గుణానంద జేగురుపాటి నాగభూషణ స్వామి అన్నారు. పాతపట్నంలోని ఇందిరమ్మ కాలనీ పరమానంద సౌన్నాయిల పాపారావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం పలు ప్రత్యేక పూజలతో పాటు శివరామ దీక్షితులు వారి పల్లకీ సేవ జరిగింది. మంగళవారం ఉదయం నాలుగు గంటల నుంచి ప్రభాత సేవ, మేల్కొలుపు కార్యక్రమాలు జరిగాయి. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇందిరమ్మ కాలనీలోని శ్రీ నీలమణి సన్నిధానంలో వేదాంతీత వైజ్ఞానిక మహాసభలో నిర్గుణానంద జేగురపాటి నాగభూషణ స్వామి ఆధ్యాత్మిక ఉపన్యాసమిచ్చారు. దైవభక్తి వల్లనే మనిషి జీవితం సంస్కరించబడుతుందని, పరమాత్మ చింతన తోనే ప్రతి జీవికి మోక్ష ప్రాప్తి లభిస్తుందని నాగభూషణ స్వామి అన్నారు. అక్కర్లేని భావావేశాలు, క్షణికావేశం వంటి అవ లక్షణాలు మనుషులకు కలి ప్రభావంతో కలుగుతున్నాయని, కలి ప్రభావం నుంచి కాపాడుకోవడానికి పరమేశ్వరుని చరణాలే శరణ్యమని ఉపదేశించారు. ఉపన్యాస అనంతరం ఇందిరమ్మ కాలనీలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవిరి రాజస్వామి అచలానంద, కెల్ల ఆదినారాయణ స్వామి (స్వామి భావానంద), భక్తులు సౌన్నాయిల విజయ,ఇందిరమ్మ కాలనీలోని ఇతర భక్తులు పాల్గొన్నారు.

## నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో గోసంరక్షణ



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** గోసంరక్షణ కార్యక్రమం నిర్వహించిన కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి పెద్దాపురం సేవారత్న అవార్డు గ్రహీత భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో రథసప్తమి మహా పర్వదినం సందర్భంగా పెద్దాపురం పాండవుల మెట్టపై వెలసియున్న సూర్యనారాయణ స్వామివారి ఆలయం కొండ దిగువన నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పులిహోర,మంచినీళ్లు,మజ్జిగ సుమారు 5000 మందికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గోమాత ప్రాముఖ్యత తెలియజేస్తూ,గోవును భారతీయుల జాతీయ సంపద అని,గోమాతను మనం అందరం కాపాడుకోవాలని,కేంద్ర ప్రభుత్వం తక్షణమే గోమాతను జాతీయ జంతువుగా పరిగణిస్తూ సంపూర్ణ గోవధ నిషేధించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం గోవుని రాష్ట్ర జంతువుగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ సభ్యులు సేవాదళ్ సభ్యులు 200 మందికి పైగా పాల్గొన్నారు. హిందువులు అందరూ ధర్మమార్గంలో నడుస్తూ,ధర్మం పాటిస్తూ, గోవులను రక్షించి,గోవులను పోషించాలని నాగేంద్ర చౌదరి తెలియజేశారు

## ఆంధ్ర భద్రాద్రి క్షేత్రం నిర్మాణానికి ముహూర్తం ఖరారు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావుని ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని సందర్శించాలని కోరిన కమిటీ సభ్యులు కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో నిర్మాణ దశలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్రం నుండి కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,గోగుల వెంకటేశ్వరరావు,పత్రి రమణ,నేతి శ్రీనివాసరావులు రామసేన సభ్యురాలు జయలక్ష్మి నేతృత్వంలో విశ్వహిందూ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 8వ తేదీన ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి గుమ్మం ముహూర్తం చేయుటకు వేద పండితులు నిశ్చయించడంతో ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని సందర్శించాలని కమిటీ సభ్యులు ఆయనని కోరారు. అనంతరం జైశ్రీరామ్ కండువాలతో కమిటీ సభ్యులు శాలువా కప్పి రథసప్తమి పర్వదినాన ఘనంగా సన్మానించారు. అనంతరం విశ్వ హిందూ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 9న ఆదివారం నాడు ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి వస్తానని చెప్పారని కమిటీ సభ్యులు తెలిపారు అలాగే ఆలయ నిర్మాణానికి తన వంతు సాయం చేస్తానన్నారని కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్ధసారధి,కంబాల నారాయణరావు,రామసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే సత్యప్రభ

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం మంగళవారం రథ సప్తమి సందర్భంగా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉషా ఛాయా పద్మిని సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి 50 వ దివ్య కళ్యాణ మహోత్సవంనకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన పత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా మరియు మండల ఎన్డీయే కూటమి శ్రేణులు



# అభివృద్ధి నిరోధకులు.. ప్రకాష్ రెడ్డి సోదరులు





- రోడ్డు లేక స్కూల్ పిల్లలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోలేదు
- చాపట్ల రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- మూడు నెలల్లోనే రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులు తీర్చామన్న సునీత

**అనంతపురం ఫిబ్రవరి 4:** రాప్తాడు నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లోనిర్మాణంలో ఉన్న రోడ్డు నిలిపివేసి.. చిన్నపిల్లలు, రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోని నాయకులు తోపుదుర్తి సోదరులు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం మరూరు గ్రామ జాతీయ రహదారి నుంచి చాపట్ల వరకు నూతనంగా నిర్మించిన 2.80కిలోమీటర్ల తారు రోడ్డును ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ ఆమెకు ఆహ్వానం పలికారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా రోడ్డు లేక స్కూల్ కు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయానికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 2. 80కిలోమీటర్ల తారు రోడ్డుతో పాటు నాలుగు కల్వర్టులు నిర్మించేందుకు 1కోటి 60లక్షలు మంజూరు చేశామన్నారు. 2019లో పని మొదలు పెట్టి.. మెటల్ రోడ్డు పూర్తి చేశామన్నారు. ఇక మిగిలిన పని చేసే సమయంలో వైసీపీ అధికారం లోకి రావడం.. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. అయితే పెండింగ్ లో ఉన్న పని పూర్తి చేయాల్సింది పోయి.. రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. మళ్లీ ఇక్కడ విద్యార్థులు, రైతులకు ఇబ్బందులు మొదలయయ్యాన్నారు. ఎన్నికల ముందు తాను వచ్చినప్పుడు ఈ సమస్య నా దృష్టికి వచ్చిందన్నారు. అందుకే అధికారంలోకి రాగానే నిధులు విడుదల చేయించి.. మూడు నెలల్లోనే మొదలుపెట్టి పని పూర్తి



చేశామన్నారు. ఈ రోజు గ్రామస్థుల ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. 2019ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డిని గెలిపిస్తే.. వారు అభివృద్ధి చేయకపోగా.. ప్రజల్ని ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే గత ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# 8న 12 వేల మంది విద్యార్థులతో యోగాసనాలు

- కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు ఫిబ్రవరి 4) :** వచ్చేనెల 8 వ తేదీన 12 వేల మంది విద్యార్థులతో యోగాసనాలు నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు సహాయ గిరిజన జి.మాడుగుల, హుకుంపేట, అరకు వ్యాలీ మండలాల సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వలన ప్రయోజనాలపై ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఎటిడబ్ల్యూ ఓ లను అడిగి తెలుసుకున్నారు. యోగాసానాలు నేర్చుకున్న విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిపై ఆరా తీసారు. యోగా నేర్చుకున్న విద్యార్థులు, నేర్చుకోని విద్యార్థులకు గల వ్యత్యాసాలను అడిగి తెలుసుకున్నారు. యోగాసనాలకు ముందు తరువాత విద్యార్థుల ఆరోగ్యంపై నివేధించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో వారానికి రెండు



సార్లు యోగాసనాలు నిర్వహించాలని సూచించారు. పరీక్షలే జీవితం కాదని ఒక సారి పరీక్ష తప్పిపోయినా మళ్లీ పరీక్షలు రాయవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పరీక్షలు తప్పతే తీసుకోకూడదన్నారు. మెలగాలన్నారు. విద్యార్థులు తొందపాటు నిర్ణయాలు ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, సబ్కలెక్టర్ శౌర్యమన్ పటేల్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజనిపాడేరు, యోగాగురు పతంజిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ దృష్టికి ధర్మవరం చేనేత సమస్యలు!

విజయవాడలో మంత్రి లోకేష్ ను కలిసిన పరిటాల శ్రీరామ్!

అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 4: చేనేతలు, హాకీ గ్రౌండ్, ఎంజేపీ పాఠశాల సమస్యల్ని వివరించిన శ్రీరామ్

శిల్క్ రాయితీ పథకం అమలుకు శ్రీరామ్ విజ్ఞప్తి

హాకీ ఆస్ట్రో టర్ఫ్ గ్రౌండ్, హాకీ అకాడమీ మంజూరు చేయాలని విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్

ధర్మవరంలో చేనేతలు, విద్యార్థులు, హాకీ క్రీడాకారుల సమస్యల్ని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని మంత్రి నివాసంలో మంగళవారం లోకేష్ ను శ్రీరామ్ కలిశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజాసమస్యలు, ఇతర వాటి గురించి చర్చించారు. మంత్రి లోకేష్ గారికి పలు అంశాలపై శ్రీరామ్ వినతి పత్రాలు అందజేశారు. ఇందులో ముఖ్యంగా శిల్క్ రాయితీ అంశాన్ని ప్రస్తావించారు. చేనేత పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ హ్యాండ్ లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (%ఙ.ఎ.ఐ.జ%.) ద్వారా శిల్క్ పై రాయితీ అందేదన్నారు. దీని వలన ధర్మవరంలో ప్రతి చేనేత కార్మికునికి ఉపయోగపడేదన్నారు. ఈ పథకం వర్తిస్తే చేనేతతో అనుబంధంగా ఉన్న డైయింగ్, శిల్క్ మర్చంట్స్, రీలర్స్, ట్విస్టర్స్, వైండింగ్ మొదలైన అన్ని విభాగాలకు ఉపాధి లభిస్తుందన్నారు. వేలాది మంది చేనేతలకు ఉపయోగపడే ఈ పథకాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలుపరచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హాకీ ఆస్ట్రో టర్ఫ్ గ్రౌండ్, హాకీ అకాడమీ మంజూరు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణంలో 1954 సంవత్సరం లో ధర్మాంభ అథ్లెటిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది హాకీలో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో రాణించారన్నారు. అంతే కాకుండా ఇక్కడ జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలు కూడా జరుగుతున్నాయన్నారు. హాకీ అంటే ఏపీలో ధర్మవరం క్రీడాకారులే గుర్తొస్తారన్నారు. అందుకే హాకీని మరింత ప్రోత్సహించే విధంగా ధర్మవరం పట్టణంలో హాకీ ఆస్ట్రో టర్ఫ్ మైదానం, హాకీ అకాడమీని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ.. వెంటనే శాప్ ఛైర్మన్ ని కలిసి అన్ని అంశాలు వివరించాలని.. త్వరలోనే ధర్మవరంలో హాకీకి ఒక మంచి గ్రౌండ్ నిర్మాణం చేపడుదామని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం సమీపంలోని రేగాటిపల్లిలో ఉండాల్సిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రస్తుతం బత్తలపల్లిలో నిర్వహిస్తున్నారని.. ఇక్కడ అందుకు తగిన విధంగా మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఎస్సీ, బీసీ విద్యార్థులు సుమారు 360మంది ఉన్నారని.. అందుకు తగిన విధంగా బత్తలపల్లిలో సౌకర్యాలు లేవన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలతో పాటు విద్యకు సంబంధించిన సౌకర్యాలు



కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిటాల శ్రీరామ్ చెప్పిన అన్ని అంశాల మీద మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు....

## రథసప్తమి సందర్భంగా రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**కాకినాడ జిల్లా రిపోర్టర్ ఫిబ్రవరి 04:** "రథసప్తమి" సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని, రథోత్సవాన్ని ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి దంపతులు. పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో "రథసప్తమి" సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని, రథోత్సవాన్ని ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,అనపర్తి నియోజకవర్గం NDA నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం NDA నాయకులు,పెదపూడి మండల NDA నాయకులు,గొల్లల మామిడాడ గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్లో మౌలిక సదుపాయాలు



**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** ఎపిలో ఎమ్.ఐ.డి.హెచ్ కింద ఆమోదించిన ప్రాజెక్టుల సంఖ్య 1033 కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ వెల్లడి మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ పథకం పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఢిల్లీ : మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ 2023-24 ఆంధ్రప్రదేశ్ లో ఆమోదించిన మార్కెట్ మౌలిక సదుపాయాల(మండీలు, రిటైల్ మార్కెట్లు, వెండింగ్ కార్టు) ప్రాజెక్టుల సంఖ్య 608 వుండగా, 2024-25లో ఎమ్.ఐ.డి.హెచ్ పథకం ఎపిలో మంజూరైన మార్కెట్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సంఖ్య 1033 గా వుందని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ వెల్లడించారు. అలాగే చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 123 ప్రాజెక్టులు ఆమోదించగా, ఎన్టీఆర్ జిల్లాలో 28 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ ఎం ఐ డి హెచ్ పథకం ప్రారంభం నాటి నుంచి ఆమోదించిన మార్కెట్ మౌలిక సదుపాయల ప్రాజెక్టుల సంఖ్య వివరాలు, అలాగే ఎపిలో ఈ పథకం ప్రారంభం నుండి మార్కెట్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం సహాయం పొందిన స్వయం సహాయక సంఘాలు ఎస్ హెచ్ జి సి ఉత్పత్తిదారుల సంస్థలు ఎఫ్ పి ఓ ఎస్ సంస్థలు, వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీల ఏపీఎంసీ సంఖ్యను తెలపాలంటూ కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ను ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం లోక్ సభలో అడగటం జరిగింది.. వీటికి కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు. ఈ పథకం ప్రారంభం నుంచి ఎపి కి మార్కెట్ మౌలిక సదుపాయాల కోసం చేసిన కేటాయింపులో విడుదల చేసిన నిధుల వివరాలు పేర్కొన్నారు. 2014-15 లో రూ 74.59 కోట్లు కేటాయింపు చేయగా, రూ 64.68 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. 2024-25 వరకు ఈ పథకం కింద ఎపి కి మొత్తం రూ 703.09 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

## 18వ వార్షికోత్సవ ప్రజా జ్యోతి జర్నలిస్ట్ డైరీ ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రజాజ్యోతి దినపత్రిక 18వ వార్షికోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రజాజ్యోతి జర్నలిస్ట్ 2025 నూతన సంవత్సరం డైరీని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి రాష్ట్ర కోఆర్డినేటర్ మార్పు అనంద్ పాల్గొన్నారు



## శిరస్త్రణ లేకుంటే చలానా తప్పదు




**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల పట్టణ మహిళ ఎస్సై సిహెచ్ చంద్రావతి తెలిపారు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం పాత బస్టాండ్ వద్ద మహిళా ఎస్సై చంద్రావతి పట్టణ ట్రాఫిక్ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి హెల్మెట్ ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హెల్మెట్ ధరించని వారికి చలానాలు విధించామని మహిళా ఎస్సై తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వెలిగొండ సాధన తోనే మస్తానయ్యకు నివాళి

మస్తానయ్య స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

**కనిగిరి ఫిబ్రవరి 4** :కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో మంగళవారం ఘనంగా కీర్తిశేషులు మస్తానయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కందుకూరు రోడ్డు లోని మస్తానయ్య స్మారక స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సంతాప సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత వర ప్రసాదిని వెలుగొండ ప్రాజెక్టు సాధన తోనే మస్తానయ్యకు ఘనమైన నివాళి అని నారాయణ అన్నారు. పామూరు ప్రాంత బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతర పోరాటం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. మస్తానయ్య ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలని ఎంఎల్ నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్డి మౌలాలి, పోతుల ప్రభాకర్, పాలపర్తి మస్తాన్ రావు, ఆకుల మోహన్ రావు, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, ఇవి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దారపనేని, బైరెడ్డి

**కనిగిరి ఫిబ్రవరి 4 :** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మంగళవారం, శ్రీ సూర్య జయంతి రథసప్తమి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు.

# "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి




**- : అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**

**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**

**అనంతపురం, ఫిబ్రవరి 04 :** అనంతపురం జిల్లాలోఈనెల 5వ తేదీన జాతీయస్థాయిలో నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో ఈనెల 5వ తేదీన నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మాట్లాడుతూ నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను, ఐడి కార్డులను సిద్ధం చేయాలని డిపిఓకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎవరెవరు వస్తున్నారు అనేది ముందుగానే చూసుకొని వారికి ఒక అధికారిని అటాచ్ చేయాలని, అతిథులకు వసతి సౌకర్యాలు కల్పించాలని, ఇందుకోసం 23 మంది లైజన్ అధికారులను నియమించగా, వారికి శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికోసం భోజన ఏర్పాట్లు చక్కగా చేయాలని డిఎస్ఓను ఆదేశించారు. స్టేజిపై సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అనంతపురం తహసీల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పిపిటిని ఫైనలైజ్ చేయాలని, స్టాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. స్టేజిపై పుష్పాలంకరణ ఆకర్షణీయంగా చేపట్టాలన్నారు. అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్ల లేకుండా ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.



- ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవనాయుడు, అడిషనల్ ఎస్పి రమణమూర్తి, డిఎస్పి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మల్లికార్జున, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, డీఎస్డిఓ ప్రతాపరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, హార్టికల్చర్ ఎడిఏ ఫిరోజ్ ఖాన్, హార్టికల్చర్ అధికారి పల్లవి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పాలూరి రమణ అరెస్టును, సీఐ శేషయ్య వ్యాఖ్యలను ఖండిస్తూ...

**నంద్యాల జిల్లా ఎస్పీ కి వినతి...**

**నంద్యాల జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ**

**నంద్యాల్ ఫిబ్రవరి 4:** సీనియర్ జర్నలిస్ట్ పాలూరి రమణ మంత్రులు తీసి భరత్ ఎన్ ఎం డి ఫరూక్ లపై పలు ఆరోపణలు చేస్తూ తన యూట్యూబ్ ఛానల్ లో పోస్ట్ చేసిన విషయంపై అలాగే మంత్రి టీజీ భరత్ సన్నిహితుడు విటల్ శెట్టి బ్లాక్మెయిల్ చేశాడంటూ పోలీసులు కేసులు నమోదు చేసి కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య గత శనివారం రాత్రి అరెస్టు చేయడం జరిగింది. రమణను కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య శనివారం రాత్రి అరెస్టు చేస్తున్న సందర్భంలో ఉదయాన్నే పోలీస్ స్టేషన్ కు వస్తానని చెప్పినా కూడా సీఐ వినకుండా... దొంగల కోసం అర్ధరాత్రి వస్తానని చెప్పి అనుచిత వ్యాఖ్యలు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సీనియర్ జర్నలిస్ట్ రమణ పై సిఐ శేషయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం నంద్యాల జిల్లా జర్నలిస్ట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సీఐ శేషయ్య పై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా నంద్యాల జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు సీనియర్ పాత్రికేయులు ప్రభాకర్ చౌదరి,శ్రీనివాసులు మాట్లాడుతూ...ఉమ్మడి కర్నూలు జిల్లాలో జర్నలిస్టుగా పలు మీడియా సంస్థలలో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ పాలూరి రమణను గత శనివారం పోలీసులు అరెస్టు చేశారని, ఈ నేపథ్యంలో సీఐ శేషయ్య జర్నలిస్ట్ రమణను దొంగల కోసం అర్ధరాత్రి వస్తామని అని అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది యావత్ జర్నలిస్టులను అవమానపరిచినట్లే అని అన్నారు. ఏవైనా మీడియాలో వార్తలు జర్నలిస్టులు ప్రచురించిన, పోస్ట్ చేసిన వాటిపై ఖండనలు, పరువు నష్టం దావా వేయవచ్చని అయితే ఓ సీనియర్ జర్నలిస్టును సీఐ అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరచడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. సిఐపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ డిఐజిని, నంద్యాల జిల్లా ఎస్పీని కోరడం జరిగిందని తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందిస్తూ సీఐపై తగిన చర్యలను చేపడతామని హామీ ఇచ్చారన్నారు. . కార్యక్రమంలో నంద్యాల జిల్లా జర్నలిస్ట్ యాక్షన్ కమిటీ సభ్యులు....... పాల్గొన్నారు..

## ఘనంగా జరిగిన రథసప్తమి మహోత్సవ వేడుకలు.

**ధర్మవరం ఫిబ్రవరి 4:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో రథసప్తమి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా భక్తాదులు, అడ్డ హాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ సభ్యులు, అర్చకులు, ఆలయ అధికారులు నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలిత చెన్నకేశవ స్వామి కు ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక అలంకరణను అర్చకులు కొనే రాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించారు. ఒకే రోజున ఆలయం నుండి సూర్యప్రభ, శేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలకు ప్రత్యేక అలంకరణ గావించి పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఏడు వాహనాలకు ఉభయ దాతలుగా వ్యవహరించిన అందరినీ కూడా ఆలయ చైర్మన్, ఆలయ అధికారులు పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు. గత సప్తమి సందర్భంగా విరాళాలు ఇచ్చిన సేవాకర్తలకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నమయ్య సేవా మండలి వారు శిష్య బృందం ఆలపించిన కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.ఆర్.వెంకటేశులు, అడ్డ హాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్,ప్రసాద్ అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం, భక్తాదులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం

**జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**

**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు అమలు**




**కడప ఫిబ్రవరి 4:** జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్ల లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైనా చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైనా సమీక్షించా - మన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందు వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు**

త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు

**కబ్జారాయుళ్లను ఉపేక్షించం**

జిల్లాలో వేల ఎకరాల్లో భూములు అన్యాక్రాంతయ్యాయని, కబ్జాలపై విచారణ సాగుతోందని, ఆక్రమణలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాసనసభ్యులు ,ఎమ్మెల్సీ లు, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## గుంతకల్లులో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం ఏర్పాటు**

**జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో ...పోలీసులు, ఆర్టీఏ శాఖల సంయుక్తంగా నిర్వహణ**






**గుంతకల్ ఫిబ్రవరి 4:** గుంతకల్లులో... జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2025 లో భాగంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో గుంతకల్లు ఆర్టీఓ కార్యాలయం నందు ఈరోజు పోలీసులు, ఆర్టీఏ శాఖల సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉప రవాణా అధికారి ఎం.వీరరాజు, గుంతకల్ టూటౌన్ సీఐ మస్తాన్, ఎంవిఐ రాజ బాబు, తదితరులు పాల్గొని డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన చేశారు. వృత్తి ధర్మంతో పాటు ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో డాక్టర్లు తెలియజేశారు.

## జాతీయ కో ఆర్డినేటర్ గా జి. నాగభూషణ

**నియామక పత్రాన్ని అందజేసిన డాక్టర్ పోతుల నాగరాజు**



**అనంతపురం ఫిబ్రవరి 4:** జాతీయ స్థాయిలో రిజర్వేషన్ల పరిరక్షణ కోసం, రాజ్యాంగ హక్కుల కోసం, చట్టసభలలో బీసీరిజర్వేషన్ కోసం జరిగే కార్యక్రమాలలో ఎస్సీ ఎస్టీ, మైనార్టీ ఉద్యోగుల భాగస్వామ్యం చాలా కీలకం కాబట్టి ఆ దిశగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ను విస్తరణ చేయడానికి ఈయన నియామకం ఉపయోగ పడుతుంది అని సంస్థ వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు భావించి గత 25 సంవత్సరాలనుండి రిజర్వేషన్ వర్గాల సంక్షేమము, అభివృద్ధి కోసం, రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యల కోసం పని చేస్తున్న అనుభవం ఉన్న నాగభూషణం గారి సేవలను గుర్తించి జాతీయ ప్రయోజనాల కోసం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల రిజర్వేషన్ ఉద్యోగులు నాగభూషణం గారికి అభినందనలు తెలిపారు.

## పోలీస్ డైరీ- ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ గంగాధర రావు





**విజయవాడ ఫిబ్రవరి 4 :**కృష్ణా జిల్లా పోలీస్ శాఖ డైరీని జిల్లా ఎస్పీ గంగాధరరావు ఆవిష్కరించారు ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పోలీస్ డైరీ - 2025 ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ, "పోలీస్ డైరీ" పోలీసు శాఖకు ఎంతో అవసరమైన ప్రాముఖ్యత కలిగిన మార్గదర్శక గ్రంథమని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది తమ రోజువారీ విధుల నిర్వహణలో, వివిధ నిబంధనలు, కార్యాచరణ విధానాలు, అత్యవసరమైన సమాచారం తేలికగా పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. నూతన సంవత్సరానికిగాను రూపొందించిన ఈ డైరీ సమగ్ర సమాచారంతో అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందని, దీని తయారీలో కృషి చేసిన పోలీస్ అధికారుల అసోసియేషన్ ప్రతినిధులకు, సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు , ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ , ఏ.ఓ ఎం.ఎం. సుబ్రహ్మణ్యం , ఎస్బి ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస రావు , ఆర్ఐ వెల్ఫేర్ డి. రాఘవయ్య , పోలీసు అధికారుల సంఘం సెక్రెటరీ ఎండి మస్తాన్ ఖాన్ , జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు జి. విజయ్ పాల్ గారు మరియు టి. బెనర్జీ పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలు విజయవంతం



**ధర్మవరం ఫిబ్రవరి 4:** ధర్మవరం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో మంగళవారం జరిగిన రథ సప్తమి వేడుకలు విజయవంతం గా ముగిశాయని ఆలయం అడ్ హాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రి సత్య కుమార్ కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబు, కు ఆయన ఘనంగా స్వాగతం పలికారు ఇంకా ఈ కార్యక్రమం లో జింకా రామాంజనేయులు డి. వి.శ్యామ్ రావు బిజెపి పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర శేఖర్ సాకే ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ ఫ్రూట్స్ తింటే ఇన్ని లాభాలా?



కంటి చూపు మెరుగు పడటానికి సహాయం చేస్తుంది. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కళ్లలో శుక్లాలు రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. దీనివల్ల మెదడు ఉత్తేజకరంగా మారి యాక్టివ్‌గా పనిచేస్తుంది.మార్కెట్‌లో మనకు ఎన్నో రకాల వెరైటీ ఫ్రూట్స్ అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా శీతాకాలంలో మరిన్ని రకాల పండ్లు నోరూరిస్తుంటాయి. చాలా మంది ఈ పండ్లను కొని తినడానికి ఆసక్తి చూపుతుంటారు. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ కూడా ఒకటి. ఇది నక్షత్ర ఆకారంలో ఉండి, పసుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఈ పండు రుచిలో మాత్రమే కాదు.. ఆరోగ్యపరంగా మనకు ఎన్నో లాభాలను అందిస్తుందని మీకు తెలుసా.? స్టార్‌ఫ్రూట్‌ని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందుతారని నిపుణులు చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్ రుచిలో తియ్యగా ఉండి క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకుంటే ఎక్కువ సమయం పాటు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహార శాతం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గిపోతుంది. కాబట్టి బరువు తగ్గాలని కోరుకునే వారికి ఈ పండ్లు ఉత్తమమైన ఎంపిక అని చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్‌లోని విటమిన్ బి6 శరీరమెటబాలిజంనుపెంచుతుంది. అందువల్ల క్యాలరీలు వేగంగా ఖర్చయ్యి కొవ్వు తగ్గిపోతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దాంతో సీజనల్ వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.ఇంకా,ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, చర్మం పగలకుండా ఉంటుంది. 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో సుమారు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,అసిడిటీ నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఈ పండ్లలో పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది,ఇది రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. రక్త నాళాల్లోని అడ్డంకులను ,హైబీపీ ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూడటానికి సహాయం చేస్తుంది.నాడీ మండల వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది, నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తితో పాటుగా పాటు కళ్ళను కూడా సంరక్షిస్తుంది. కంటి చూపు మెరుగు పడటానికి సహాయం చేస్తుంది.

# టీ తాగే అలవాటుందా?



మనలో చాలామంది టీ, కాఫీతోనే వారి రోజుని ప్రారంభిస్తారు. కాలంతో సంబంధం లేదు... ఉదయం లేవగానే టీ, కాఫీ గొంతులో పడాల్సిందే. టీ తాగడం ఒక సాధారణ అలవాటు. కానీ, దాని పరిమాణాన్ని నియంత్రించడం కూడా చాలా ముఖ్యం. అతిగా టీ తాగడం కూడా మీ ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబట్టి టీ ఎక్కువగా తాగడం మానుకోవాలని సూచిస్తున్నారు. అయితే, టీ అలవాటును మానుకోలేని వారు రోజుకు ఎన్ని కప్పుల టీ తాగొచ్చు అనేది తప్పక తెలుసుకోవాలంటున్నారు. రోజులో ఎక్కువ టీ తాగడం వల్ల గుండె సంబంధిత సమస్యలు వస్తాయి. అదనంగా, ఇది నిద్ర సమస్యలను కూడా పెంచుతుంది. అందువల్ల, టీని రెగ్యులర్ పరిమాణంలో మాత్రమే తీసుకోవాలని చెబుతున్నారు. టీలో అధిక మొత్తంలో కెఫీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆందోళన, నిద్రలేమి, ఒత్తిడికి కారణమవుతుంది. అంతే కాదు ఇది మీ ఆరోగ్యాన్ని కూడా పాడు చేస్తుంది. టీలో టానిన్లు ఉంటాయి. ఇది దంత సమస్యలను కలిగిస్తుంది. టీ ఎక్కువగా తాగడం వల్ల మీ దంతాలు త్వరగా పాడవుతాయి. టీ ఎక్కువగా తాగడం వల్ల గ్యాస్, కడుపు నొప్పి, అసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో టీ తాగడం మానుకోండి. టీ ఆకుల్లో కేలరీలు ఉండవు. గ్రీన్ టీ, బ్లాక్ టీలను వేడి నీళ్లలో కలిపితే తక్కువ మొత్తంలో కేలరీలు ఉత్పత్తి అవుతాయి. 250ఎశ్రీ టీలో కూడా 3 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇందుకు బదులుగా టీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ, టీలో పాలు కలిపినప్పుడే దాని క్యాలరీ కంటెంట్ పెరుగుతుంది. పాలతో టీ తాగే అలవాటు మీ బరువును పెంచుతుంది. పాలతో కలిపిన టీలో క్యాలరీ కంటెంట్ 5 నుంచి 30 కేలరీలు పెరుగుతుంది. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. మీరు బరువు తగ్గాలని అనుకుంటే.. పాలతో చేసిన టీకి బదులుగా.. ఇతర మార్గాలను ఎంచుకోవడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. పాలు, చక్కెర కలిపి తయారు చేసిన టీ తాగడం ఆరోగ్యకరమైన అలవాటు కాదంటున్నారు నిపుణులు.. ఇది మంచి రుచిగా ఉంటుంది. కానీ, ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలను అందించదు. మీరు బరువు తగ్గాలనుకుంటే.. మాత్రం ఖచ్చితంగా గ్రీన్ టీ, బ్లాక్ టీ అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు. క్యాలరీలు తక్కువగా ఉన్నందున.. అవి యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్‌తో నిండి ఉంటాయి.

# ఖర్జూరం, అరటిపండు కలిపి తింటున్నారా?



అరటి పండు, పాలు, ఖర్జూరంతో చేసిన మిల్క్ షేక్ తాగితే రోజంతా చాలా యాక్టివ్‌గా ఉంటారు. అలసట అనేది దూరం అవుతుంది. ఈ రెండింటిలో ఉండే కాల్షియం, ఐరన్ రోగనిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడుతుంది. ఇది జీర్ణక్రియను చక్కగా మారుస్తుంది. ఉదయాన్నే అరటిపండు, ఖర్జూరం కలిపిన పాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అరటిపండు, ఖర్జూరం కలిపిన పాలను ఉదయాన్నే పరగడుపున తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఖర్జూరం ఆరోగ్య ప్రయోజనాలు మనందరికీ తెలిసిందే. ఖర్జూరాన్ని రోజూ తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుందని ఆరోగ్య నిపుణులు పదే పదే చెబుతుంటారు. ఖర్జూరంతో ఐరన్, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం,ప్రోటీన్, పొటాషియం, విటమిన్ బి-6 పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో ఐరన్ కంటెంట్ పెరగడం నుంచి రక్త ఉత్పత్తిని ఉత్తేజపరిచే వరకు ఖర్జూరాలు అనేక ప్రయోజనాల్ని అందిస్తాయి. అలాంటి ఖర్జూరాలకు అరటి పండు యాడ్ చేసి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయంటున్నారు పోషకాహార నిపుణులు. అరటిపండును ఖర్జూరంతో కలిపి తింటే మరింత మేలు చేస్తుందని చెబుతున్నారు.

అరటి పండు, ఖర్జూరం కలిపి తినడం వల్ల రక్తహీనత తొలగిపోతుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేయడానికి తోడ్పడుతుంది. అయితే ఈ రెండింటితో తయారు చేసిన జ్యూస్ పరగడుపున తాగితే అనేక లాభాలున్నాయి. సన్నగా ఉన్నవారు తరచూ బనానా, ఖర్జూరాలు తింటే వెయిట్ కూడా పెరుగుతారని నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్, విటమిన్లు వంటి అనేక పోషకాలు ఇందులో లభిస్తాయి. ఖర్జూరంతో అరటిపండు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. దీని వల్ల పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. పాలు, అరటిపండు, ఖర్జూరంతో చేసిన మిల్స్ షేక్ తాగడం వల్ల అలసట, బలహీనత కూడా తొలగిపోతాయి. అరటిపండ్లు, ఖర్జూరాల్లో కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఖర్జూరంతో అరటి పండు కలిపి తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇలా తింటే పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి కూడా దోహదం చేస్తుంది. అరటి పండు, పాలు, ఖర్జూరంతో చేసిన మిల్క్ షేక్ తాగితే రోజంతా చాలా యాక్టివ్‌గా ఉంటారు. అలసట అనేది దూరం అవుతుంది. ఈ రెండింటిలో ఉండే కాల్షియం, ఐరన్ రోగనిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడుతుంది. ఇది జీర్ణక్రియను చక్కగా మారుస్తుంది. ఉదయాన్నే అరటిపండు, ఖర్జూరం కలిపిన పాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అరటిపండు, ఖర్జూరం కలిపిన పాలను ఉదయాన్నే పరగడుపున తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

# ఆరోగ్య సమస్యలకు డీటాక్స్ ఫుడ్స్!



శరీరాన్ని డీటాక్స్ చేయడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. దీనికోసం సరైన ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, అప్పుడప్పుడు ఉపవాసం చేయడం, ఆకుపచ్చ కూరగాయలు, గ్రీన్ టీ, బ్లాక్ టీ వంటివి తీసుకోవడం మంచిది. ఇవి హానికరమైన టాక్సిన్స్ ని బయటకు పంపి, జీర్ణక్రియను మెరుగుపరిచి శక్తిని పెంచుతాయి. డీటాక్స్ చేయడం అంటే శరీరాన్ని శుభ్రపరచడం, విశ్రాంతినివ్వడం. మనం శరీరాన్ని బయటి నుండి మాత్రమే కాకుండా లోపల నుండి కూడా శుద్ధి చేయాలి. డీటాక్స్ చేయడం వల్ల వ్యాధుల ప్రమాదం తగ్గడంతో పాటు రక్తం శుద్ధి అవుతుంది. మలినాలు కూడా తొలగిపోతాయి. నీరసం, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, తలనొప్పి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఉన్నప్పుడు శరీరాన్ని డీటాక్స్ చేయడం చాలా అవసరం. శరీరానికి పోషకాహారం చాలా ముఖ్యం. పోషకాహారం తీసుకుంటే శరీరం సహజంగానే డీటాక్స్ అవుతుంది. సేంద్రీయ, సహజ పద్ధతుల్లో పండించిన ఆహారం తీసుకోవాలి. నూనె, కారం, మసాలాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తగ్గించాలి. సేంద్రియ పద్ధతిలో ఉత్పత్తి చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీరం సహజంగా శుద్ధి అవుతుంది. శరీరాన్ని సహజంగా డీటాక్స్ చేయాలనుకుంటే రోజుకి తగినంత నీరు తాగాలి. నీరు ఎక్కువగా తాగితే బాడీలోని టాక్సిన్స్ మూత్ర రూపంలో బయటికి వెళ్తాయి. రోజుకి 5 నుండి 6 లీటర్ల నీరు తాగడం వల్ల బాడీలో పేరుకుపోయిన మలినాలు బయటికి వచ్చి శరీరం శుభ్రపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది సహాయపడుతుంది. మనం ప్రతిరోజు ఏదో ఒకటి తింటూ ఉంటాం. దీనివలన బాడీలో టాక్సిన్స్ పేరుకుపోతాయి. కాబట్టి బాడీ డీటాక్స్ అవ్వడానికి అప్పుడప్పుడు ఉపవాసం కూడా చేయాలి. ఒకటి రెండు రోజులు హెవీ మీల్స్ బదులు తేలికైన ఫుడ్ తీసుకోండి. ఈ సమయంలో పండ్లు, కూరగాయలు తినొచ్చు. దీనివలన రోజంతా తేలిగ్గా ఉండటమే కాకుండా కడుపు, జీర్ణ వ్యవస్థకి విశ్రాంతి ఇచ్చినట్టు అవుతుంది. ఆకుపచ్చ కూరగాయలు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటిలో బాడీ డీటాక్సీఫికేషన్ ఒకటి. ఆకుపచ్చ కూరగాయల్ని స్మూతీస్, సలాడ్స్ రూపంలో తీసుకోవచ్చు. బచ్చలికూర, పాలకూర, దోసకాయ వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటితో పాటు క్యారెట్, బీట్‌రూట్ మొదలైనవి కూడా తీసుకోవచ్చు. వీటిలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి బాడీకి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.

# నరాలు బలహీనంగా ఉన్నాయా..?



నరాల వ్యవస్థ శరీరంలో విద్యుత్ సంకేతాలను పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నరాల సరైన పనితీరు కోసం కొన్ని ఖనిజాలు, ప్రోటీన్లు, విటమిన్లు అవసరం. నరాల ఆరోగ్యానికి ఉత్తమమైన కొన్ని ఆహారాల గురించి మీరు తెలుసుకోవాలి. ఈ పోషకాలను కలిగి ఉన్న ఆహారాలు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచివి.సోయాబీన్ నరాల ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి నరాల వ్యవస్థకు అవసరమైనవి. ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.70 శాతం లేదా అంతకంటే ఎక్కువ కోకో కంటెంట్ ఉన్న డార్క్ చాక్లెట్ ఫ్లేవనాయిడ్స్, కెఫీన్, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఈ పదార్థాలు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. పైగా వయస్సు బాధిత మానసిక సమస్యలను నెమ్మదిగా తగ్గిస్తాయి. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు ఉన్న చేపలు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాల బంగారు మూలం. ఇవి మెదడు నిర్మాణానికి ముఖ్యమైనవి. జ్ఞాపకశక్తి, మానసిక ఆరోగ్యం, నరాల వ్యవస్థను మెరుగుపరుస్తాయి. బటర్ ఎక్కువగా ఉండే పండ్లలో విటమిన్ ఖ, ఫోలేట్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతాయి. మెదడులో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. గుడ్లు కొలిన్ అనే పోషకాన్ని కలిగి ఉంటాయి. ఇది అసిటైల్కోలిన్‌గా మారుతుంది. ఇది మెదడు కణాలు, ఇతర అవయవాల మధ్య సంభాషణకు అవసరమైనది.

# బిజినెస్

## లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో కొనసాగుతున్నాయి. నేటి ఉదయం 9:30 సమయానికి నిఫ్టీ 231 పాయింట్లు నష్టపోయి 23,253కు చేరింది. సెన్సెక్స్ 682 పాయింట్లు దిగజారి 76,802 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 108.71 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 75.5 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్లు 4.57 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.76 శాతం నష్టపోయింది. నాస్‌డాక్ 1.2 శాతం దిగజారింది. కొత్త ఏడాదిలో తొలిసారి పరపతి సమీక్షను చేపట్టనున్న రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం (7న) విధాన నిర్ణయాలను ప్రకటించనుంది. దాదాపు ఐదేళ్ల తదుపరి ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత 11 సమావేశాలలో వడ్డీ రేట్లకు కీలకమైన రెపోను 6.5 శాతం వద్దే యథాతథంగా కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి కాలంలో రెపో రేటులో 2.5 శాతం కోతను అమలు చేసింది. రిటైల్ ధరల ఇండెక్స్ (సీపీఐ) డిసెంబర్‌లో 4 నెలల కనిష్టం 5.22 శాతానికి దిగివచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 4 శాతానికి పరిమితంకానున్న అంచనాల నేపథ్యంలో ఈసారి ఆర్‌బీఐ రెపో రేటును పావు శాతం తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.

## మార్కెట్లకు 'టారిఫ్'ల బెంబేలు



దేశీయ స్టాక్ మార్కెట్లలో మోడీ సర్కార్ బడ్జెట్ విశ్వాసాన్ని నింపలేకపోయింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపు నిర్ణయం ప్రపంచ దేశాల మార్కెట్లను ఆందోళనకు గురి చేశాయి. ఎఫ్ఐఐలు తరలిపోవడం, డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ పతనాన్ని చవి చూడటం, వాణిజ్య యుద్ధ భయాలు తదితర కారణాల నేపథ్యంలోనే సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 319.22 పాయింట్లు లేదా 0.41 శాతం పతనమై 77,186.74కు దిగజారింది. ఇంట్రాడేలో 77,260-76,756 మధ్య కదలాడింది. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ సైతం 121 పాయింట్ల నష్టంతో 23,361 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టి, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటిసి షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు అధిక లాభాలను నమోదు చేశాయి.

# ట్రంప్ చిచ్చులకు రూపాయి చిత్తు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిచ్చులకు రూపాయి చిత్తడి అవుతోంది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు అధోపాతాళానికి పడిపోతుంది. సోమవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 55 పైసలు క్షీణించి 87.17కు దిగజారి.. ఆల్‌టైం కనిష్ట స్థాయిని చవి చూసింది. కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనాపై 10 శాతం చొప్పున ట్రంప్ టారీఫ్‌ల పెంపు ప్రకటనతో భారత కరెన్సీ తీవ్ర ప్రభావితమయ్యింది. భారత్‌కు ట్రంప్ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామి అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వ వర్గాలకు ట్రంప్ టారీఫ్‌ల చర్యలతో రూపాయి పతనం, మార్కెట్ల క్షీణతతోనైనా మేలుకొలుపు కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 87 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో ఏకంగా 87.29కి పడిపోయింది. తుదకు 55 పైసలు కోల్పోయి 87.17 వద్ద ముగిసింది. ఇది భారత రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవమైన ప్రదర్శన. ఇంత జరుగుతున్నా భయపడాల్సిందేమీ లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తూహిన్ కాంత పాండే పేర్కొనడం గమనార్హం. శుక్రవారం సెషన్‌లో 86.62 వద్ద ముగిసింది. భారత స్టాక్ మార్కెట్ల నుంచి భారీగా విదేశీ సంస్థాగత పెట్టుబడులు (ఎఫ్ఐఐ)లు తరలిపోవడానికి తోడు అమెరికా టారీఫ్‌ల భయాలు, డాలర్‌కు విలువ పెరగడం తదితర పరిణామాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేశాయని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ముడి చమురు బ్యారెల్ ధర 1.41 శాతం పెరిగి 76.74 వద్ద ముగిసింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే డాలరుతో రూపాయి విలువ 90కి చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదని నిపుణులు పేర్కొంటున్నారు. రూపాయి ప్రస్తుతం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, వచ్చే 6-8 వారాల పాటు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని ఆర్‌బిఎల్ బ్యాంక్ ట్రెజరీ హెడ్ అన్షుల్ చెందక్ పేర్కొన్నారు.

# డీప్ సీక్ ఏఐకు షాక్.. డేటా చోరీ ఆరోపణల నేపథ్యంలో నిషేధం




ఏఐ రంగంలో చాట్ జీపీటీకు ఇటీవల చైనాకు సంబంధించిన డీప్ సీక్ పరుగులు పెట్టించిన సంగతి అందరికీ తెలిసిందే. చాట్ జీపీటీకు ప్రత్యామ్నాయంగా డీప్ సీక్ ఆదరణ పొందుతుందని అందరూ అనుకున్నారు. అయితే డీప్ సీక్‌పై డేటా చౌర్యం ఆరోపణల నేపథ్యంలో నిషేధం విధించారనే వార్త టెక్ వర్గాల్లో సంచలనంగా మారింది. డీప్‌సీక్ ఆర్1, చైనీస్ ఏఐ మోడల్ ఇది చాలా తక్కువ వ్యవధిలో వేగంగా ప్రజాదరణ పొందింది. చైనాకు వినియోగదారుల డేటాను పంపిందనే ఆరోపణలపై ఇప్పుడు డీప్ సీక్‌పై నిషేధం విధించారు. గత వారం సిలికాన్ వ్యాలీలో సంచలనం సృష్టించిన ఏఐ సాధనం యూఎస్ అధికారులు భద్రతాపరమైన ప్రమాదాన్ని గుర్తించారు. టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ జాతీయ భద్రతా సమస్యలను చూసిన తర్వాత అధికారికంగా ప్లాట్‌ఫారమ్‌ను ఏ ప్రభుత్వ పరికరాల్లో ఉపయోగించకుండా నిషేధం విధించారు. ఈ నేపథ్యంలో డేటా గోప్యతా ప్రమాదాల కారణంగా చైనీస్ ఏఐ సాధనాలను పరిమితం చేయాలనే డిమాండ్లు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. డీప్‌సీక్ ఆర్1 కాకుండా టెక్సాస్ సంభావ్య ముప్పులుగా లేబుల్ చేసిప శఖుశీష్ట్రశీఅస్త్రంప్త్రబ, రెడ్ నోట్, లెమన్ 8లను నిషేధించింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ (సీసీపీ)తో ముడిపడి ఉన్నాయని ఆరోపించినందున, ఇది కీలకమైన యూఎస్ మౌలిక సదుపాయాలను రాజీ చేయగలదని గవర్నర్ అబాట్ పేర్కొన్నారు. సున్నితమైన వినియోగదారు డేటాను సేకరించేందుకు చైనా ఏఐ, సోషల్ మీడియాను ఉపయోగిస్తుందనే భయంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. అమెరికాలో ఇటీవల టిక్ టాక్ తన సేవలను వెనక్కి తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సమయంలో అమెరికా యూజర్లకు శఖుశీష్ట్రశీఅస్త్రంప్త్రబ బలమైన ప్రత్యామ్నాయంగా మారింది. దాదాపు 300 మిలియన్ల రోజువారీ యాక్టివ్ యూజర్‌లను కలిగి ఉన్న ఈ చైనీస్ యాప్ ఇప్పటికే చైనా, మలేషియా, తైవాన్‌లలో ప్రజాదరణ పొందింది. అయినప్పటికీ పెరుగుతున్న భద్రతా సమస్యల కారణంగా యూఎస్ అధికారులు ఇప్పుడు దాని కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. టిక్ టాక్ మాతృ సంస్థ బైట్ డ్యాన్స్‌కు చెందిన నిషేధిత యాప్ లెమన్ 8 ఇప్పటికే వినియోగదారు డేటాను దుర్వినియోగం చేస్తుందని ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## టీ20ల్లో మోస్ట్ డేంజరస్ మాన్‌స్టర్స్ వీళ్లే..

# భారీ రికార్డ్ సృష్టించిన ముగ్గురు





టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ఆండ్రీ రస్సెల్ నిలిచాడు. అతను 5321 బంతుల్లో ఈ మైలురాయిని అందుకున్నాడు. ఏబీ డివిలియర్స్ (5985 బంతులు), గ్లెన్ మార్క్స్‌వెల్ (5915 బంతులు) వంటి ప్రముఖ ఆటగాళ్లను అతను వెనక్కి నెట్టాడు. ఈ ఘనత సాధించిన ముగ్గురు ఆటగాళ్ల గణాంకాలను ఇప్పుడు చూద్దాం.. : ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు.

నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9000 పరుగుల మార్కును చేరుకున్న ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 1. ఆండ్రీ రస్సెల్ (5321 బంతులు): టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. 2. గ్లెన్ మాక్స్‌వెల్ (5915 బంతులు): ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు. టీ20 క్రికెట్‌లో 9000 పరుగుల మైలురాయిని దాటడానికి మాక్స్‌వెల్ 5915 బంతులు తీసుకున్నాడు. మాక్స్వెల్ ఇప్పటివరకు ఆడిన 459 మ్యాచ్‌ల్లో 10 వేలకు పైగా పరుగులు సాధించాడు.

## మనోడు మామూలోడు కాదు భయ్యో..

## నెట్ వర్త్, లగ్జరీ కార్ల కలెక్షన్



ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో 37 బంతుల్లో సెంచరీ సాధించి, యువ భారత క్రికెటర్ అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్‌లో విజయాలను సొంతం చేసుకున్నాడు. అతను ఇప్పుడు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు, ఇది అతని అధిక బ్యాంక్ ఖాతా, విలాసవంతమైన కార్ల కలెక్షన్ ద్వారా వ్యక్తమవుతుంది. అభిషేక్ శర్మ తన సామర్థ్యాన్ని దేశీయ క్రికెట్, ఐపీఎల్ లో నిరూపించుకున్నాడు, తద్వారా జాతీయ జట్టు తరపున కూడా విజయాలను సాధించగలిగాడు. 2025 ఐపీఎల్ సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ 14 కోట్ల రూపాయలు చెల్లించి అభిషేక్ శర్మను జట్టులో కొనసాగించింది. ఈ భారీ మొత్తంతో అతని క్రికెట్ ప్రపంచంలో విలువను, అలాగే అతని ప్రతిభను చూపిస్తుంది. ఈ జీతం అతని ఆదాయంలో ఒక ముఖ్యమైన భాగం. ఐపీఎల్ లో సంపాదించడమే కాకుండా, అభిషేక్ శర్మ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల ద్వారా కూడా ఆదాయాన్ని సంపాదించుకుంటాడు. ఈ ఎండార్స్‌మెంట్‌లు అతనికి ఏటా 6-8 లక్షల రూపాయల వరకు ఆదాయం తీసుకొస్తాయి, ఇది అతని ఆర్థిక స్థితిని మరింత బలపరిచింది. అభిషేక్ శర్మ నికర విలువ సుమారు రూ. 12 కోట్లు, అంటే 1.5 మిలియన్‌ల వరకు ఉంటుంది. ఈ సంపద ప్రధానంగా అతని క్రికెట్ కాంట్రాక్టులు, దేశీయ లీగ్‌లలోని ప్రదర్శనల నుండి వచ్చింది. అభిషేక్ శర్మ క్రికెట్ మూలాలున్న కుటుంబం నుండి వచ్చాడు, అతని తండ్రి రాజ్ కుమార్ శర్మ ఒకప్పుడు క్రికెటర్ కానీ ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నారు. అతని తల్లి మంజు శర్మ గృహిణి. అతను తన జీవితాన్ని కోమల్, సానియా శర్మ అనే ఇద్దరు తోబుట్టువులతో పంచుకుంటాడు. అభిషేక్ శర్మకి లగ్జరీ కార్లపై చాలా అభిరుచి ఉంది. అతనికి %దీవీఔ 320ఎ% అనే కారు ఉంది, ఇది పనితీరు, ఇంధన సామర్థ్యం మేళనంగా ప్రసిద్ధి చెందింది. ఈ కారు అతనికి సౌకర్యాన్ని, అద్భుతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్‌లో సాధించిన విజయాలతో పాటు, అతని వ్యక్తిగత జీవితం కూడా ఎంతో ప్రేరణదాయకంగా ఉంటుంది. అతని ప్రదర్శనలు దేశీయ లీగ్‌లలో, ఐపీఎల్ లో ఉన్నప్పటికీ, అతని ఆటకు సంబంధించిన కసి, కృషి, పట్టుదల అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది. జట్టులో ముఖ్య ఆటగాడిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి టీమ్‌లో కొనసాగటం, అతని క్రీడా ప్రతిభను మళ్లీ నిరూపిస్తుంది. అలాగే, వ్యక్తిగత జీవితం, కుటుంబం, స్నేహితులతో గడిపే సమయం కూడా అతనికి ఎంతో ముఖ్యమైనవి. ఈ విధంగా, అభిషేక్ శర్మ తనకంటూ ఒక విజయగాథను రాసుకుంటూ, తన ఆటలోనే కాకుండా, ప్రైవేటు జీవితంలోనూ సమృద్ధిగా ఎదుగుతున్నాడు.

## కోహ్లీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్



ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కెప్టెన్ ఎవరనేది ప్రస్తుతం ప్రధాన చర్చనాంశంగా మారింది. ఫాఫ్ డు ప్లెసిస్ తప్పుకున్న తర్వాత, విరాట్ కోహ్లీ మళ్ళీ కెప్టెన్ అవుతారా అనే ప్రశ్న మొదలైంది. ఆర్‌సీబీ సీఓఓ రాజేష్ మీనన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. కోహ్లీ 143 మ్యాచ్‌లలో ఆర్‌సీబీకి నాయకత్వం వహించాడు, కానీ ట్రోఫీ గెలిపించలేదు. అయితే, అభిమానులు కోహ్లీ రిటర్న్‌ను ఆశిస్తున్నారు. విరాట్ కోహ్లీ మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సారథ్యం వహించగలడా? ఫాఫ్ డు ప్లెసిస్ విడుదలైన తర్వాత నుంచి ఇటువంటి ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు కెప్టెన్ ప్రశ్నపై జట్టు నుంచి ఓ కీలక ప్రకటన వచ్చింది. అదేంటో ఓసారి చూద్దాం.. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ తర్వాత టీం ఇండియా ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించనున్నారు. ఆ తరువాత, భారత ఆటగాళ్ళు ఐపీఎల్ 2025 లో కనిపిస్తారు. ఈ టీ-20 లీగ్ కొత్త సీజన్ మార్చి 21 నుంచి ప్రారంభమవుతుంది. అయితే, ఈ సీజన్ గురించి అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి ఎవరు కెప్టెన్ అవుతారు? ఆర్‌సీబీ కెప్టెన్ పేరు ఇంకా ఖరారు కాలేదు. విరాట్ కోహ్లీ మరోసారి ఆర్‌సీబీ సారథ్యం వహించవచ్చని చాలాసార్లు వార్తలు వచ్చాయి. మరోసారి అలాంటి వార్తలు ఊపందుకుంటున్నాయి. ఈ విషయంపై ఆర్‌సీబీ బృందం నుంచి కీలక ప్రకటన కూడా వచ్చింది. కోహ్లీ మళ్ళీ ఆర్‌సిబి కెప్టెన్ అవుతాడా? అధికారికంగా ఇంకా ఏమీ చెప్పనప్పటికీ, కోహ్లీ మరోసారి నాయకత్వం వహించగలడని అభిమానులు నమ్ముతున్నారు. ఫాఫ్ డు ప్లెసిస్ విడుదలైన తర్వాత, తదుపరి కెప్టెన్ పేరు ఇంకా ప్రకటించలేదు. ఇంతలో, ఆర్‌సీబీ కెప్టెన్ ప్రశ్నపై ఆర్‌సీబీ సీఓఓ రాజేష్ మీనన్, 'ప్రస్తుతానికి మేం ఏం నిర్ణయించుకోలేదు' అంటూ చెప్పుకొచ్చాడు. అన్నారు. మా బృందంలో చాలా మంది నాయకులు ఉన్నారు. అలాంటి ఆటగాళ్ళు 4-5గురు ఉన్నారు. ఏమి చేయాలో ఇంకా చర్చ జరగలేదు. మేమంతా ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తాం' అంటూ తెలిపాడు. 143 మ్యాచ్‌ల్లో ఆర్‌సిబికి నాయకత్వం: ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి విరాట్ కోహ్లీ ఆర్‌సీబీతో అనుబంధం కలిగి ఉన్నాడు. అతను చాలా సంవత్సరాలు ఈ జట్టుకు నాయకత్వం వహించాడు. 2011లో, అతను మొదటిసారి జట్టుకు నాయకత్వం వహించాడు. అయితే, అతను 2013 సంవత్సరంలో పూర్తి సమయం కెప్టెన్ అయ్యాడు. అతను 2021 వరకు నిరంతరం కెప్టెన్‌గా కొనసాగాడు. ఆ తరువాత అతను కెప్టెన్సీని విడిచిపెట్టాడు. తరువాత ఫాఫ్ డు ప్లెసిస్ జట్టును నడిపించాడు. ప్లెసిస్ లేకపోయినా, విరాట్ కొన్ని మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.


# 4 నెలల్లో 3 హిట్లు

కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది. గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్ లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.బాక్సాఫీస్ దగ్గర రూ.100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.



# అప్సరలా మెరిసిపోతున్న రకుల్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో తెలుగు అభిమానుల మనసు దోచుకున్న ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగింది. ప్రస్తుతం ఈ నటి బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఇక టాలీవుడ్‌లో ఆఫర్స్ లేకపోవడంతో బాలీవుడ్ చెక్కేసిన రకుల్ అక్కడే వరసగా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్న విషయం తెలిసిందే.అంతే కాకుండా బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీ వివాహం చేసుకుంది ఈ బ్యూటీ. ఇక ఈ మధ్య రకుల్ వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారును ఫిదా చేస్తుంది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ చంకీలు ఉన్న క్రీం కలర్ సారీలో మెరిపోయింది. ఈ చీరలో ఈ అమ్మడు అచ్చం అప్సరాలా కనిపిస్తుంది. యితే ఈ ముద్దుగుమ్మ మెరీ హస్బెండ్ మూవీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంత ముద్దుగా ముస్తాబైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రకుల్ ఈ ఫొటోలను తన ఇన్‌స్టాలో షేర్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కాగా, ఆఫొటోస్ పై మీరు ఓ లుక్ వేయండి.



# అబ్బాయిలా మారిపోయిన సమంత

ఏమాయ చేశావే సినిమాతో కుర్రకారు మనసు దోచేసుకున్న ముద్దుగుమ్మ సమంత. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకొని, వరస సినిమాలతో టాలీవుడ్‌నే షేక్ చేసిందని చెప్పవచ్చు. వరసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటూ, టాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. కెరీర్ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలోనే సమంత ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అనారోగ్య సమస్యలతో ఈ బ్యూటీ చాలా రోజుల పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి, రెస్ట్ తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడిప్పుడే ఈ ముద్దుగుమ్మ తన హెల్త్ ప్రాబ్లమ్స్ నుంచి బయటపడి, మళ్లీ సినిమాలపై ఫోకస్ చేసింది. మా ఇంటి బంగారం లాంటి ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉంది. ఇక ఈ మధ్య సమంత నా అభిమానుల కోసం నేను సినిమాలు చేస్తాను. కానీ ఛాలెంజింగ్‌గా ఉన్న పాత్రలనే ఎంచుకుంటాను అని తెలిపిన విషయం తెలిసిందే. అయితే తాజాగా సామ్ స్టన్నింగ్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ఈ బ్యూటీ తన ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫొటోల్లో అచ్చం అబ్బాయిలా కనిపిస్తుంది. ఇందులో సమంత చాలా అందంగా ఉంది. దీంతో ఈ ఫొటోలపై పలువురు పలు విధాలుగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరు సూపర్ అంటే మరికొందరు ఈ బ్యూటీ హాలీవుడ్ చెక్కేస్తుంది అందుకే ఇలా రెడీ అయ్యిందని అంటున్నారు.



# ఆ దర్శకుడితో హ్యాట్రిక్ కోసం..



గోపీచంద్ సంపత్ నందిలది సక్సెస్‌ఫుల్ కాంబినేషన్. 'గౌతమ్‌నంద' హిట్ అయ్యాయి. 'గౌతమ్‌నంద' థీమ్ బాగుంటుంది. గోపీచంద్ క్లాసీ లుక్‌లో అలరించాడు. సిటీమార్ కమర్షియల్‌గా మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పుడు వీరిద్దరూ హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధమయ్యారు. గోపీచంద్, సంపత్‌నంది నుంచి ముచ్చటగా మూడో సినిమా రాబోతోంది. దీనికి సంబంధించిన చర్చలు నడుస్తున్నాయి. ప్రస్తుతం సంపత్ నంది శర్వానంద్‌తో ఓ సినిమా తీస్తున్నారు. ఈ నెలలోనే సెట్స్‌పైకి వెళ్తుంది. దీని తరవాత గోపీచంద్ సినిమా పట్టాలెక్కుతుంది. ఈలోగా గోపీచంద్ కూడా ఓ సినిమా పూర్తి చేస్తారు. సినిమా థియేటర్లు ప్రస్తుతం శర్వాతో తీసే సినిమాపై సంపత్ పూర్తి ఫోకస్ తో ఉన్నారు. ఈ సినిమా కోసం నగర శివార్లలో ఓ భారీ సెట్ తీర్చిదిద్దారు. దాదాపు 70 శాతం షూటింగ్ ఈ సెట్లోనే జరుగుతుంది. హీరోయిన్, విలన్ పాత్రల ఎంపిక జరిగింది. త్వరలోనే టైటిల్‌తోపాటుగా మిగిలిన వివరాలు బయటకు వస్తాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com